**విలేఖరులు కావలెను**

ప్రతికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా ప్రతిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం
ప్రతి అక్షరం జనం కోసం






JANASAMUDRAM.COM

సంపుటి: 03 | సంచిక : 18 | సోమవారం, ఏప్రిల్ 22, 2024 | RNI NO: APTEL16151 | పేజీలు : 8


# రెండ్రోజులు అక్కడక్కడా వర్షాలు



## రాష్ట్రంపై కొనసాగుతున్న ఉపరితల ద్రోణి

హైదరాబాద్: రాష్ట్రంలో రానున్న రెండ్రోజులపాటు అక్కడక్కడా తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. దక్షిణ ఛత్తీస్‌గఢ్ నుంచి తెలంగాణ, రాయలసీమ మీదుగా కోస్తా తీరం వరకు ఉపరితల ద్రోణి కొనసాగుతున్నట్లు పేర్కొంది. ఇది సముద్రమట్టం నుంచి సగటున 0.9 కిలోమీటర్ల ఎత్తులో కేంద్రీకృతమై ఉన్నట్లు వివరించింది. దీని ప్రభావంతో రాష్ట్రంలో అక్కడక్కడా ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి వర్షాలు కురవొచ్చని అంచనా వేసింది. మరోవైపు రాష్ట్రంలోని చాలా ప్రాంతాల్లో ఆదివారం సాధారణ ఉష్ణోగ్రతలే నమోదయ్యాయి. అయితే వచ్చే రెండ్రోజులు సాధారణం కంటే కాస్త ఎక్కువగానే ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని, ఉక్కపోత పెరగొచ్చని వాతావరణ శాఖ తెలిపింది. ఉష్ణోగ్రతల పెరుగుదలకుతోడు రెండు రోజులపాటు వడగాడ్పులు కూడా వీయొచ్చని పేర్కొంది.

# హామీలిచ్చి మర్చిపోవడం కాంగ్రెస్‌కు అలవాటే

## తెలంగాణలో బీజేపీకి డబుల్ డిజిట్ సీట్లు: రఘునందన్‌రావు



హైదరాబాద్: ప్రజలకు హామీలు ఇచ్చి మర్చిపోవడం, వాటిని అమలు చేయకుండా కాలయాపన చేయడం కాంగ్రెస్‌కు అలవాటేనని బీజేపీ సీనియర్ నాయకుడు, మెదక్ పార్లమెంటు అభ్యర్థి మాధవనేని రఘునందన్‌రావు అన్నారు. ఆదివారం ఓ హెూటల్‌లో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన 'క్రాస్ టాక్ విత్ రఘునందన్‌రావు'కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం ప్రజలతో బ్యాంకు ఖాతాలు తెరిపించి పారదర్శకతను పెంచిందని, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా ఉపాధి హామీ కూలీలకు సకాలంలో నిధులు అందుతున్నాయని, ఈ ఘనత కేవలం మోదీకి మాత్రమే దక్కుతుందన్నారు. ఇప్పుడు దేశంలో కూరగాయలు అమ్మే వ్యాపారులు సైతం డిజిటల్ పేమెంట్స్ ఆప్షన్ ఎంచుకున్నారన్నారు. హామీలు ఇవ్వడం కాంగ్రెస్ వంతయితే అమలు చేయడం మా వంతు అయ్యిందని, 1980లో మెదక్‌కు రైల్ ఇస్తానని ఇందిరా గాంధీ హామీ ఇస్తే... చివరకు మోదీ హయాంలో అమలయ్యిందన్నారు.



# పంట నష్టం 15,000 ఎకరాల్లో

### ప్రాథమిక అంచనా రూపొందిస్తున్న అధికారులు

### ఇప్పటివరకు 3,120 ఎకరాల్లో నష్టం జరిగిందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడి

హైదరాబాద్: రాష్ట్రంలో అకాల వర్షాలు, వడగళ్లతో దాదాపు 15 వేల ఎకరాల్లో పంటనష్టం వాటిల్లినట్టు అనధికారిక లెక్కలు చెబుతున్నాయి. దీంతో వ్యవసాయశాఖ అప్రమత్తమైంది. నష్టపోయిన పంటలు, రైతుల వివరాలను అధికారులు గుర్తిస్తున్నారు. ఈ విషయంపై వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం సమీక్షించారు. ఇప్పటికే పేర్కొన్న 2,200 ఎకరాలకు అదనంగా శనివారం కురిసిన అకాల వర్షాలకు మరో 920 ఎకరాల్లో మొత్తం 3,120 ఎకరాల్లో పంటనష్టం వాటిల్లినట్టు ఆయన తెలుపారు. ఇంకా అంచనా వేసే పనిలో అధికారులు నిమగ్నమయ్యారని, ఇప్పటివరకు రంగారెడ్డి, జనగాం, నిర్మల్ జిల్లాల్లో పంట నష్టం నమోదైందన్నారు.

# వ్యవస్థలన్నీ విధ్వంసం..

బీజేపీకి ఓట్లడిగే అర్హతే లేదు

రాజ్యాంగాన్ని కాపాడాలంటే ఇండియా కూటమిని గెలిపించాలి

రాష్ట్రంలో బీఆర్ఎస్, బీజేపీలను బొంద పెట్టాలి

ప్రభుత్వం పడిపోతదని ఎవరైనా అంటే కొడతాం

తనతోపాటు సీఎంగా అర్హత ఉన్న వ్యక్తి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డే అని వ్యాఖ్య



యాదాద్రి: 'ప్రధాని మోదీ దెబ్బకు దేశంలో ప్రజాస్వామ్య, పార్లమెంటరీ వ్యవస్థలన్నీ కుప్పకూలిపోయాయి. సుప్రీంకోర్టు, ఎన్నికల కమిషన్, ఈడీ, సీబీఐలన్నింటినీ చెరబట్టి విధ్వంసం సృష్టిస్తున్నారు. అంబేడ్కర్ రచించిన రాజ్యాంగాన్ని కాపాడాలంటే దేశంలో ఇండియా కూటమి గెలవాలి. రాహుల్‌గాంధీని ప్రధాని చేయాలి..' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. భిన్నాభిప్రాయాలు ఉన్నా కాంగ్రెస్ ఎన్నడూ కమ్యూనిస్టులను కించపర్చలేదన్నారు. ఇండియా కూటమిగా మనమందరం కలిసి బీజేపీ, బీఆర్ఎస్‌ను బొంద పెట్టాలని చెప్పారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం రాత్రి భువనగిరి జిల్లా కేంద్రంలో జరిగిన కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. బిడ్డ కోసం కేసీఆర్ గూడుపుఠాణి: 'పార్లమెంట్ సాక్షిగా రాష్ట్ర అవతరణను తప్పుపట్టిన ప్రధాని నరేంద్ర మోదీ, ఆయన పార్టీకి చెందిన కిషన్‌రెడ్డి, బండి సంజయ్, అర్వింద్, బూర నర్సయ్యగౌడ్‌లకు ఓట్లు అడిగే అర్హత లేదు. తన బిడ్డకు బెయిల్ ఇప్పించడానికి బీజేపీతో కేసీఆర్ గూడు పుఠాణి నడుపుతున్నారు. బీఆర్ఎస్‌కు ఒక్క సీటు వచ్చినా ఢిల్లీకి వెళ్లి మోదీకి తాకట్టు పెడతారు. ఏ అవకాశం వచ్చినా, ఏ బిల్లు పెట్టినా గత పదేళ్లలో బీఆర్ఎస్ వాళ్లు బీజేపీకే మద్దతు పలికారు..' అని రేవంత్ విమర్శించారు.

'కాంగ్రెస్‌ను ఓడించాలని కేసీఆర్ అంటున్నాడు. ఎందుకు ఓడించాలి? ఆడబిడ్డలకు ఆర్టీసీలో ఉచిత బస్సు సౌకర్యం కల్పించినందుకు ఓడించాలా? రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా రూ.10 లక్షల వరకు ఉచిత వైద్య సదుపాయం కల్పించినందుకు ఓడించాలా? 40 లక్షల కుటుంబాలకు రూ.500కే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నందుకు ఓడించాలా? కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మూడు నెలల్లో 30 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం. ఈ మేరకు వివరాలు ఇస్తాం. దమ్ముంటే భువనగిరి సెంటర్‌లో చర్చకు రావాలి. కేసీఆర్ తెలంగాణను చెరబట్టి రూ.7 లక్షల కోట్ల అప్పుల కుప్పగా మార్చాడు. పోటీ పరీక్షలు నిర్వహించకుండా నిరుద్యోగుల ఉసురు తీసుకున్న వ్యక్తి కేసీఆర్. పదేళ్లలో ఒక్కరికి కూడా కేసీఆర్ డబుల్ బెడ్రూం ఇల్లు ఇవ్వలేదు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలనే నిర్ణయం తీసుకుంది. వంద రోజుల్లో పేదల సంక్షేమానికి ఇన్ని కార్యక్రమాలు చేస్తూ ముందుకెళుతుంటే.. ప్రభుత్వం పడిపోతుందని కేసీఆర్ పదే పదే అంటున్నాడు. ఇదేమైనా ఫుల్ బాటిలా పడిపోవడానికి? ప్రభుత్వం పడిపోతదని ఎవరైనా మాట్లాడితే ఉరికించి కొడతాం..' అని సీఎం అన్నారు. 'నాతో పాటు ఎవరికైనా ముఖ్యమంత్రి పదవికి అర్హత ఉందంటే అది కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికే. అధిష్టానం ఆదేశాల ప్రకారం నేను ప్రత్యేక పరిస్థితిలో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టా. ముఖ్యమంత్రి పదవిని నేను ఎప్పుడూ బాధ్యతతో చూశానే తప్ప అహంకారంతో చూడలేదు.



# 24న 'ఇంటర్', 25న 'జేఈఈ'

### మే మొదటివారంలో టెన్త్ ఫలితాలు

హైదరాబాద్: పరీక్ష ఫలితాల కోసం ఎదురుచూస్తున్న లక్షలాది మంది విద్యార్థులకు ఇది శుభవార్తే. వచ్చే 15 రోజుల్లో ముఖ్యమైన పరీక్షల ఫలితాలు వెలువడనున్నాయి. దీనికోసం విద్యా శాఖ అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నెల 24వ తేదీన ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాలు వెల్లడించనున్నారు. రెండేళ్లకు కలిపి మొత్తం 9.80 లక్షల మంది పరీక్ష రాశారు. వాస్తవానికి ఈ నెల 22నే ఫలితాలు వెల్లడించాలని అధికారులు అనుకున్నారు. అయితే సాంకేతికపరమైన పరిశీలన ఆలస్యం కావడంతో 23న ప్రకటించాలని భావించారు. ఆ రోజు మంగళవారం కావడంతో ఓ అధికారి సెంటిమెంట్ కుదరదని చెప్పా రు. దీంతో ఫలితాల వెల్లడి 24కు వాయిదా పడింది. ఇంటర్ పరీక్షలు ఈ ఏడాది ఫిబ్రవరి 28 నుంచి మార్చి 18 వరకూ జరిగాయి. మార్చి 16 నుంచే మూల్యాంకనం చేపట్టారు. ఇది ఏప్రిల్ మొదటి వారంతో ముగిసింది. ఈసారి మాల్‌ప్రాక్టీస్ కేసులు ఎక్కువయ్యాయి. గ్రామీణ నేపథ్యమున్న విద్యార్థులు సిలబస్ సకాలంలో పూర్తవ్వలేదని చెబుతున్నారు. దీంతో ఫలితాలు కాస్త తగ్గుతాయనే సంకేతాలు వెలువడుతున్నాయి.

# వైఎస్సార్‌సీపీలోకి భారీగా చేరికలు

చిన్నయపాలెం, అనకాపల్లి: ఏపీలో ఎన్నికల వేళ ప్రతిపక్ష పార్టీలకు వరుస ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. ఈ క్రమంలోనే జనసేన పవన్ కల్యాణ్, చంద్రబాబుకు గట్టి షాక్ తగిలింది. తాజాగా కొందరు జనసేన కీలక నేతలు వైఎస్సార్‌సీపీలో చేరిపోయారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానించారు. కాగా, అనకాపల్లి జిల్లా పెందుర్తి నియోజకవర్గం చిన్నయపాలెం నైట్ స్టే పాయింట్ వద్ద సీఎం జగన్‌ను జనసేన నేతలు, టీడీపీ నాయకులు కలిశారు. ఈ సందర్భంగా వారంతా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. అధికార పార్టీలో చేరిన వారిలో జనసేన పార్టీ సీనియర్ నేత గంపల గిరిధర్, ఎన్. శ్రీనివాస్, జి.శ్రీజ, జి. ధనుష్. విద్యావేత్త అలీవర్ రాజు రాయ్ ఉన్నారు. వీరిందరికీ సీఎం జగన్ పార్టీ కండువాలు కప్పి వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానించారు. ఇక, 2019లో జనసేన పార్టీ తరపున విశాఖ సౌత్ నియోజకవర్గం నుంచి గంపల గిరిధర్ పోటీ చేశారు. మరోవైపు.. భీమిలి నియోజకవర్గానికి చెందిన జనసేన నేత, ఫెడరేషన్ ఆఫ్ ఏపీ అండ్ టీఎస్‌ఎఫ్‌సీఆర్‌ఏ ఎన్‌జీఓస్ చైర్మన్, విద్యావేత్త అలీవర్ రాజు రాయ్ కూడా వైఎస్సార్‌సీపీలో చేరారు. అలాగే, శంకర్ ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ ట్రస్టీ కృష్ణ కుమార్, టీడీపీ జిల్లా మాజీ అధ్యక్షురాలు, ఉడా మాజీ డైరెక్టర్ డి.భారతి, టీడీపీ యువజన విభాగం నేతలు చరణ్, సందీప్‌లు, కిరణ్మయి, దాసు కూడా వైఎస్సార్‌సీలో చేరారు.



# నా జీవితంలోంచి వెళ్లిపోయిన ఆడబిడ్డల గురించి మాట్లాడతావేం!: పవన్



పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో నిర్వహించిన వారాహి విజయభేరి సభలో జనసేనాని పవన్ కల్యాణ్ సీఎం జగన్ పై నిప్పులు చెరిగారు. 151 మంది ఎమ్మెల్యేలు, 30 మంది ఎంపీలను కలిగివున్న జగన్ వ్యక్తిగత జీవితాల గురించి మాట్లాడుతున్నాడని మండిపడ్డారు. "ఏం జగన్... నోరు ఎలా ఉంది? మీ అర్ధాంగి భారతి గారిని పెళ్లాం అంటే నచ్చుతుందా? జగన్ పెళ్లాం భారతి గారు అంటే నీకు కోపం రాదా? మా వ్యక్తిగత జీవితాల గురించి నీ నోటికి ఏదొస్తే అది మాట్లాడతావా? నీకు బుద్ధుందా... ఏమాత్రం ఇంగిత జ్ఞానం ఉందా? నువ్వొక ముఖ్యమంత్రివేనా? అరే... ఎవరి వ్యక్తిగత జీవితాల్లో ఒడిదుడుకులు ఉండవు? అందరి సంసారాలు బాగున్నాయా? కుటుంబాలు అన్నాక గొడవలు ఉండవా? భార్యాభర్తల మధ్య సఖ్యత లేకపోతే విడిపోతారు... నా జీవితంలోంచి వెళ్లిపోయిన ఆడబిడ్డల గురించి మాట్లాడుతూ ముగ్గురు పెళ్లాలు ముగ్గురు పెళ్లాలు అంటావు... మూరు?డా...! దిగజారిపోయి మాట్లాడుతున్నావు... ఏం, ఒళ్లెలా ఉంది నీకు? భయపడతాం అనుకుంటున్నావా? జాగ్రత్తగా మాట్లాడు" అంటూ పవన్ సీరియస్ వార్నింగ్ ఇచ్చారు.



## భక్తులతో కిటకిటలాడిన ఏడుపాయల దేవస్థానం.. శివసత్తుల పూనకాలతో దద్దరిల్లిన ఏడుపాయల ప్రాంగణం..అమ్మవారిని దర్శించుకునేందుకు పొరుగు రాష్ట్రాల నుండి భారీగా భక్తులు



జన సముద్రం న్యూస్, ఏప్రిల్ 21, (పాపన్నపేట ) ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ ఏడుపాయల వన దుర్గ భవాని దేవస్థానం ఆదివారం నాడు ఏడుపాయల ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది అమ్మవారిని దర్శించుకు నేందుకు మహారాష్ట్ర, కర్ణాటక, సోలాపూర్, హైదరాబాద్ నుండే కాక భక్తులు భారీగా తరలివచ్చారు అనంతరం భక్తులు మంజీరా నదిలో పుణ్యస్నాలు ఆచరించి కోరికలు తీర్చే కొంగు బంగారం అయినా ఏడుపాయల వన దుర్గమ్మను భక్తులు దర్శించుకుని తీర్థప్రసాదాలు తీసుకున్నారు అనంతరం అమ్మవారికి భక్తులు బోనాలు, ఒడి బియ్యం, తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు భక్తులు అధిక సంఖ్యలో రావడంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏడుపాయల పాలకమండలి తగు జాగ్రత్తలు తీసుకున్నారు అలాగే ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పాపన్నపేట ఎస్సై నేతృత్వంలో గట్టి బందోబస్తు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఏడుపాయల ఈవో మోహన్ రెడ్డి, చైర్మన్ బాలా గౌడ్, ఆలయ అర్చకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు కనీస సౌకర్యాలు లేవు భక్తుల ఆందోళన ఏడుపాయలకు ప్రతి ఆదివారం అమ్మవారిని దర్శించుకునేందుకు వేలాది మంది గా భక్తులు వస్తుంటారు భక్తులకు వసతి గృహాలు లేక చెట్ల కిందనే వండుకొని తినాల్సిన పరిస్థితి ఏర్పడిందని భక్తులు తెలిపారు



## మోత్కుపల్లి పోరాటానికి అండగా ఉంటాం

### మాదిగ. సమాజాన్నిమేల్కొలుపుతాం

### ఎమ్ ఆర్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముదిగొండ ఎల్లేష్ మాదిగ

జన సముద్రం దేవరకొండ ప్రతినిధి ఏప్రిల్:21మాజీ మంత్రివర్యులు పెద్దలు మాదిగ జాతి ముద్దు బిడ్డ మోత్కుపల్లి నరసింహులు అమీర్పేట్ వెల్నెస్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు అన్నగారు త్వరగా కోలుకోవాలని ఎమ్ ఆర్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముదిగొండ ఎల్లేష్ మాదిగ అన్నారు,తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మాదిగలకు ఒక ఎమ్ పి టికెట్ కూడా కేటాయించకపోవడంతో ఒక్కరోజు దీక్ష చేయడం జరిగింది తర్వాత అన్న ఆరోగ్యం క్షిణించడం తో అమీర్పేట్ వెల్ నెస్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారు, అన్నగారిని పరామర్శించడం జరిగింది అని తెలిపారు , మోత్కుపల్లి పోరాటానికి తెలంగాణ మాదిగ యువతరం మద్దతిస్తుందని అన్నారు, మాదిగ సమాజాన్ని మేల్కొల్పాడనికి అన్న తో కలిసి ఉద్యమిస్తాము అని అన్నారు,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు గౌరవ శ్రీ రేవంత్ రెడ్డి తెలంగాణ మాదిగ సమాజానికి న్యాయం చేయాలని కోరుతున్నాము అని అన్నారు , అదేవిధంగా అమీర్పేట్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న,మోత్కుపల్లిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరామర్శించాలని అన్నారు,పెద్దలు మాజీ మంత్రివర్యులు మోత్కులు నరసింహులు అన్న ఆలోచన విధానాన్ని ప్రభుత్వం పాటించాలని మాదిగల ఆత్మగౌరవం దెబ్బ నే విదంగా నిర్ణయాలు తీసుకోవద్దు అని అన్నారు, ముఖ్యమంత్రి మాదిగలకు న్యాయం చేయాలనీ అని కోరారు.



## బాల రాజు మరణం బి ఎస్ పి కి తీరని లోటు

### కరడు గట్టిన బి ఎస్ పి వాది వెలిజల బాలరాజు

### శ్రద్ధాంజలి ఘటించిన రాష్ట్ర నాయకులు



జన సముద్రం దేవరకొండ ప్రతినిధి ఏప్రిల్:21 Bsp మాజీ రాష్ట్ర కార్యదర్శి ఎలిజాలబిబాలరాజు పార్థివాదేహానికి నివాళి అర్పించారు. ఈ సందర్భంలో ఆయన పార్టీకి చేసిన సేవలు గుర్తు చేశారు.1984 లో ఓ సామాన్య కార్యకర్త గా మొదలైఇప్పటి వరకు బి ఎస్ పి తప్ప వేరే పార్టీ లేదని ,తన జీవితాన్ని పార్టీ కే అంకితం చేసిన మహానేత .ఆయన సేవలు అనితర సాధ్యం.ఎంతో మంది కొత్త పాత నేతలతో కలిసి పనిచేసి నల్లగొండ జిల్లాలో బి ఎస్ పి కి ఒక గుర్తింపు తెచ్చిన వ్యక్తి . బి ఎస్ పి బాలరాజు గా దేవరకొండ లో గుర్తింపు తెచ్చుకున్నారు. ఏ వ్యక్తి నైన ఆత్మీయంగా పలకరిస్తూ ,తనపని తాను చేసుకుంటూ అందరి మన్ననలను పొందిన వెలిజాల బాలరాజు అని గుర్తు చేసుకున్నారు.ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర బి ఎస్ పి కో ఆర్డినేటర్ మాసారం సిద్ధార్థ ఫూలే, ఎమ్ బాలయ్య ,కట్టా యాదయ్య ,నల్లగొండ జిల్లా అధ్యక్షులు డా: ఏకుల రాజా రావు,సయ్యద్ పాషా,కాంబాలపల్లి వెంక టయ్య , సుభాని, ఎర్రకృష్ణ జాంభవ్, పి శ్రీరాములు, సిగ శ్రీనివాస్,గెలవయ్య, పాల్గొన్నారు

# గూడూరు మండల కేంద్రంలో బిఆర్ఎస్ బిజెపి నుంచి కాంగ్రెస్ పార్టీలో 200 ల కుటుంబాల భారీ చేరికలు



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 21 మహబూబాబాద్ జిల్లాగూడూరు మండల కేంద్రంలో రమేష్ చందర్ రెడ్డి అధ్యక్షతన, గూడూరు మండల అధ్యక్షుడు చిట్టె వెంకన్న ఆధ్వర్యంలో , వెంకట్ రావు, గ్రామ అధ్యక్షతన కోపతితండా,చిన్న ఏల్లపుర్, బుపతిపేట, మూడు గ్రామాల నుండి 200 మంది కుటుంబాలు ముక్కుముడిగా బిఆర్ఎస్ ,బిజెపి, పార్టీ ల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మహబూబాబాద్ శాసనసభ్యులు శ్రీ డాక్టర్ భూక్య మురళి నాయక్ మొన్న జరిగినటువంటి జన జాతర సభలో ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి సభా అనంతరం పూర్తిస్థాయి నమ్మకంతో పార్టీలో చేరేమన్నారు ముందు ముందు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం యొక్క అభివృద్ధి లో భాగమైతున్నందుకు సంతోషాన్ని వ్యక్తం చేశారుఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి అయినటువంటి బలరాం నాయక్ ని భారీ మెజార్టీతో గెలిపించాలని ఈ యొక్క ప్రచార కార్యక్రమాన్ని 2వ రోజు గుడూరు మండల కేంద్రంలోని పలు గ్రామాల్లో తండాల్లో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ యొక్క ఆరు గ్యారెంటీలను కూడా ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి వారి యొక్క నమ్మకాన్ని నిలబెట్టుకున్నామన్నారు ,మాట ఇచ్చిన విధంగా ఏదైతే తుక్కుగూడలో ఇచ్చినటువంటి ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసి ప్రజల్లో ఎంతో గొప్ప ఆదరణను పొందిందని హర్షం వ్యక్తం చేశారు ఈ యొక్క కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల నిరుపేదల ప్రభుత్వమని వ్యాఖ్యానించారు, ఏదైతే పార్లమెంట్ ఎన్నికల్లో కచ్చితంగా ప్రతి కార్యకర్త ప్రతి నాయకుడు కష్టపడి అహంకృషిలా పనిచసి ప్రియతమ నాయకుడు రాహుల్ గాంధీ ని ప్రధానమంత్రి చేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్క ఎంపీ అభ్యర్థిని గెలిపించవలసిందిగా కోరారు ఈ యొక్క మహబూబాబాద్ నియోజకవర్గం నుండి ఎంపీ బలరాం నాయక్ ని బారి మెజార్టీతో గెలిపించాలని అదేవిధంగా ఈ యొక్క గెలుపును సోనియా గాంధీ కి మరియు రేవంత్ రెడ్డి గారికి రాహుల్ గాంధీ కి బహుమతిగా ఇవ్వాలని అక్కడ ఉన్నటువంటి నాయకులను కార్యకర్తలను మరియు ప్రచారంలో పాల్గొన్నటువంటి మహిళల మనులను కోరారు..దేశంలో బిజెపి మత రాజకీయాలను విద్వేష మతకల్లోలాలను సృష్టిస్తూ దేశ ప్రజల మీద భారం విధిస్తూ నిరుద్యోగ యువతను మరింత అతలాకుతలం చేస్తూ వారి యొక్క కక్షపూరితమైన రాజకీయాలకు తగిన బుద్ధి గుణపాఠం చెప్పి ఆ పార్టీనీ భూస్థాపితం చేయాలని వ్యాఖ్యానించారుమానుకోట గడ్డ అంటే కాంగ్రెస్ పార్టీ యొక్క అడ్డగా మార్చాలని ఏ ఒక్క నాయకుడైనా కార్యకర్త అయినా సరే పార్టీకి వ్యతిరేక కార్యకలాపాలు చేపడితే మాత్రం ఉపేక్షించేది లేదని కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు రానున్న రోజుల్లో కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు నాయకుడికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని వారికి మంచి స్థానం దక్కుతుందని వ్యాఖ్యానించారు...ఈ యొక్క పార్టీ చెరికల మరియు పార్లమెంట్ ఎన్నికల ఇంటింటి ప్రచార కార్యక్రమం సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యూత్ నాయకులు అలాగే మండల నాయకులు మండల యూత్ నాయకులు గ్రామ నాయకులు తండావాసులు మరియు మహిళా మణులు మాజీ సర్పంచులు ఎంపీటీసీలు కార్యకర్తలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నీరజ హాస్పిటల్ ఆద్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



జనసముద్రంన్యూస్:లక్షెట్టిపేట:ఏప్రిల్ 20:మున్సిపాలిటీ లోని నీరజ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఆదివారం స్థానిక సిఎస్ఐ చర్చ్ వద్ద ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ సందర్భంగా ఎండి. జనరల్ ఫిజీషియన్ డాక్టర్ హరీష్ కుమార్ మాట్లాడుతూ...... ఈ వేసవి కాలంలో తరచుగా నీళ్లు తాగకపోతే డిహైడ్రేషన్ గురై ప్రమాదం బారిన పడే అవకాశం ఉన్నది కావున అందరూ తగినంత నీటిని తీసుకోవాలన్నారు. ప్రజలందరూ వ్యక్తిగత శుభ్రత, పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి అన్నారు. డెంగ్యూ, మలేరియా,టైఫైయిడ్ వంటి రోగాలు ప్రబలకుండా ఉండాలంటే పరిసరాలు నీటి గుంతలు లేకుండా చూసుకోవాలని అన్నారు. దోమల వల్ల వివిధ రకాల వ్యాధుల బారిన పడడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఎండి. పిడియార్టిక్ డాక్టర్ గౌరీశెట్టి శ్రావ్య మాట్లాడుతూ..ప్రజలందరూ ఈ వేసవి లో ఎండల తీవ్రత ఎక్కువగా ఉండటం వల్ల చిన్నపిల్లలను ఎండలో తిరుగుతూ డిహైడ్రేషన్ కి గురవుతారు కావున సాధ్యమైనంత వరకు ఎండలో తిరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ముఖ్యంగా చిన్నపిల్లల్లో ఎండ తీవ్రతకి జ్వరం,వాంతులు, పలు రకాల సమస్యలతో బాధపడుతుంటే వెంటనే హాస్పిటల్ కి వెళ్లి సరైన వైద్యాన్ని పొందాలని అన్నారు. పిల్లలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచడంతో ఆనారోగ్యం బారిన పడకుండా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ మేనేజ్మెంట్ భాస్కర్ రెడ్డి ,సతీష్ రెడ్డి, రాజు, భూమన్న, నర్సింలు, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో నామినేషన్ల ప్రక్రియ లో భాగంగా మూడవ రోజు శనివారం రోజున ( 7)మంది అభ్యర్థులు నామినేషన్లు వేయడం జరిగిందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి గౌతమ్ తెలిపారు







మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జనసముద్రం న్యూస్ ఏప్రిల్ : పార్లమెంట్ నియోజకవర్గంలో నామినేషన్ల ప్రక్రియ లో భాగంగా మూడవ రోజు శనివారం రోజున ( 7)మంది అభ్యర్థులు నామినేషన్లు వేయడం జరిగిందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి గౌతమ్ తెలిపారు.భారతీయ జనతా పార్టీ నుండి ఈటెల రాజేందర్, ఈటెల జమున నామినేషన్లు పత్రాలు దాఖలు చేశారు.ప్రజా వెలుగు పార్టీ నుండి లోగరి రమేష్, ధర్మ సమాజ్ పార్టీ నుండి బోయిన దుర్గాప్రసాద్ యాదవ్ , ఇండిపెండెంట్ అభ్యర్థులుగా పెండ్యాల సాయి వరప్రసాద్, పెసరి కాయల పరీక్షిత్ రెడ్డి, కంటే సాయన్న నామినేషన్లు దాఖలు చేయడం జరిగిందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి గౌతమ్ తెలిపారు.



## మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన బి ఆర్ ఎస్ నాయకులు

ఎల్కతుర్తి ఏప్రిల్ 21 జన సముద్రం న్యూస్ ఎల్కతుర్తి మండలం బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు దామెర గ్రామ వాస్తవ్యులు సాతూరి శంకర్ పితృమూర్తి సాతూరి ఐలయ్య అనారోగ్యంతో శనివారం రాత్రి 11 గంటల సమయమున మరణించగా విషయం తెలుసుకున్న మాజీ శాసనసభ్యులు వోడితల సతీష్ కుమార్ ఆదేశాల మేరకు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు వారి ఇంటికి వెళ్లి పరామర్శించడం జరిగింది ఈ సందర్భంలో ఎల్కతుర్తి మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్. సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్ వైస్ ఎంపీపీ తంగేడ నగేష్ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కడారి రాజు మార్కెట్ కమిటీ డైరెక్టర్ తంగేడ మహేందర్ రాష్ట్ర నాయకులు గోల్లే మహేందర్ గుండ ప్రతాప్ రెడ్డి ఎల్కతుర్తి మండల సోషల్ మీడియా అధ్యక్షులు గుండేటి సతీష్ వేముల వెంకన్న సాతురి చంద్రమౌళి వెంకటేష్ యాదవ్ రవీందర్ రెడ్డి జంగం రాజు సాతురి వెంకన్న ఎం కే యాదవ్ శ్రీనివాస్ తదితరులు పరామర్శించారు



## జోరుగా కొనసాగుతున్న కల్తీ కళ్ళు దాందా? చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం? మామూళ్ల మత్తులో మునిగి తేలుతున్న వైనం?

జన సముద్రంన్యూస్, ఏప్రిల్ 21,(పాపన్నపేట) మెదక్ జిల్లా పాపన్నపేట మండల కేంద్రమైన నార్సింగి, అరికెల, ఎల్లమ్మ గడ్డ, పలు గ్రామాల్లో జోరుగా కల్తీకల్లు విక్రయం చేస్తున్నప్పటికీ ఆఫ్గారీ శాఖ మునిగితేలుతుంది? ఈ విషయంపై ఎన్నిసార్లు వార్తలు ప్రచురించిన ఎంతోమంది యువతను కల్తీకల్లుకు బానిస చేస్తున్నారు క్లోరోఫామ్, డైజోఫామ్ కలిపిన కల్తీ కళ్ళు తాగి ప్రమాదాల బారిన పడిన సంఘటనలు అనేకం ఉన్నాయి అయినప్పటికీ ఈ కల్తీ కళ్ళు దారులు ఏది ఏమైనప్పటికీ అధికార యంత్రాంగం మాత్రం చూసి చూడనట్లు పోవడం ప్రశ్నార్థకంగా మారింది ఇకనైనా సంబంధిత శాఖ అధికారులు వెంటనే కల్తీ దుకాణాలను తనిఖీ చేసి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు



## మోదీ నాయకత్వాన్ని బలపరచండి

కామేపల్లి మండలం జనసముద్రం ఏప్రిల్ 21మండలంలోని జాస్తిపల్లి గ్రామపంచాయతీలో ఇంటింటా ప్రచారం లో దేశంలో మూడోసారి మోడీకి మద్దతు ఇవ్వాలని, ఆదివారం నాడుభారత ప్రధాని గా నరేంద్ర మోడీని 3వ సారి గెలిపించాలని కోరుతూ జాస్తిపల్లి గ్రామంలో ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఇల్లందు ప్రభారీ, ఖమ్మం కార్పొరేటర్ డి. సత్యనారాయణ గారు, ఇల్లందు బీజేపీ ఇంచార్జి గోపీ, మండల అధ్యక్షులు రామారావు గారు అతిధులుగా పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య , ఉమా మురళి నాయక్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 21 మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని ఎస్సార్ ఫంక్షన్ హాల్లో జరుగుతున్నటువంటి పేరుమాండ్ల శ్రీను కుమార్తె వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరు శిరీష %డ% మధు లను ఆశీర్వదించిన ఎమ్మెల్యే దంపతులు డాక్టర్ భూక్యా మురళి నాయక్ , డా "ఉమా మురళి నాయక్ వివాహ కార్యక్రమంలో జిల్లా నాయకులు మండల నాయకులు యూత్ నాయకులు వార్డు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.



## వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన నాయకులు

యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్.21,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ బీబీనగర్ శ్రీనివాస బేకరీ ఓనర్ శ్రీనివాస్ కుమారుడి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బీబీనగర్ ఎంపిటీసీ-2 గోలి నరేందర్ రెడ్డి,బీబీనగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పంజాల పెంటయ్య గౌడ్,తదితరులు.



## వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన జెడ్పీటీసీ ప్రణీత పింగల్ రెడ్డి దంపతులు

యాదాద్రి భువనగిరి జిల్లాఏప్రిల్.21, భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం పల్లెగూడెం గ్రామానికి చెందిన శ్రీనివాస్ బేకరీ యజమాని అప్పిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి కుమారుని వివాహ వేడుకకు హజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన యదాద్రి భువనగిరి జిల్లా స్త్రీ,శిశు సంక్షేమ స్థాయి సంఘం చైర్మన్ బీబీనగర్ గోలి ప్రణీత పింగల్ రెడ్డి దంపతులు.ఈ కార్యక్రమంలో ఎండి.మోయిన్, కాసుల రాఘ వేందర్ గౌడ్,పొట్ట నవీన్ కుమార్,తుమ్మల నరసింహ రెడ్డి, ఎలుగల నరేందర్, పాల్గొన్నారు.



## మోడీ ప్రధాని కావడం పక్క. మెదక్ ఎంపీ అభ్యర్థి రఘునందన్

జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 21, మెదక్.సూర్యుడు తూర్పున ఉదయించడం ఎంత నిజమో కేంద్రంలో మూడోసారి నరేంద్ర మోడీ ప్రధాని కావడం అంతే నిజమని మెదక్ బిజెపి పార్లమెంట్ అభ్యర్థి రఘునందన్ రావు అన్నారు ఆదివారం తెలంగాణ జర్నలిస్టు యూనియన్ తో క్రాస్ టాక్ కార్యక్రమం లో రఘునదన్ పాలొగొని మాట్లాడరు నిన్న మెదక్ గడ్డపై సీఎం రేవంత్ రెడ్డి బీజేపీ పై తన అక్కసు వెళ్లకక్కర ని విమర్శించారు. సీఎం హొదాలో ఉన్న రేవంత్ రెడ్డి వ్యక్తిగతదూషణలు మానుకోవాల అన్నారు

# విస్తృతంగా బిజెపి శ్రేణుల ఎన్నికల ప్రచారం

దామరచర్ల మండలం.ఏప్రిల్ 21.(జనసముద్రం న్యూస్):దామరచర్ల మండల కేంద్రంలో మరియు మండల పరిధిలోని రాజగట్టు గ్రామంలో 227,228,229 బూత్ ఇన్చార్జి నాయకులు నల్లగొండ జిల్లా భారతీయ జనతాపార్టీ ఎంపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు,వారు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం గత పదేళ్ల నిర్విరామ కృషి అంకిత భావం పట్టుదల కారణంగా దేశం ఇంత గొప్పగా అభివృద్ధి చెంది ముందడుగు వేసిందని నరేంద్ర మోడీ తోనే భారత దేశ సమగ్రాభివృద్ధి సాధ్యమని అన్నారు,అలాగే నరేంద్ర మోడీ భారత ప్రజలందరి జీవితాల్లో మార్పు తీసుకు వచ్చారని నేడు దేశాన్ని అవినీతి రహితంగా మార్చిన ఘనత ప్రధాని నరేంద్ర మోడీకే దక్కుతుందని అన్నారు,రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి మరోసారి అఖండ విజయం సాధించడం ఖాయమని ముచ్చటగా మూడోసారి నరేంద్ర మోడీ ప్రధాని కావడం ఖాయమని అన్నారు,నల్లగొండ పార్లమెంట్ భారతీయ జనతాపార్టీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డిని కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఇట్టి కార్యక్రమంలో బిజెపి బూత్ అధ్యక్షులు మోదాల కృష్ణంరాజు యాదవ్,అనిపిరెడ్డి నాగిరెడ్డి,సత్యనారాయణ ,సైదిరెడ్డి,మండల కోఆర్డినేటర్ భీ ష్మారెడ్డి మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



# పిన్నెల్లి సోదరులు ఇల్లు కట్టే వాళ్లు కాదు ఇల్లు కూల్చేవాళ్ళు... జూలకంటి బ్రహ్మా రెడ్డి





జనసముద్రంన్యూస్ ఏప్రిల్21, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం,మాచర్ల. పిన్నెల్లి సోదరులకు ఇల్లు కూల్చడం తప్ప కట్టించడం చేతకాదని మాచర్ల నియోజకవర్గ ఎన్డీఏ కూటమి అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. శనివారం మాచర్ల పట్టణంలోని ఆజాద్ నగర్ లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆజాద్ నగర ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి బ్రహ్మారెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. ఆజాద్ నగర్ ప్రాంతంలో ఎమ్మెల్యే పి ఆర్ కె ప్రోక్లైనర్ల సహాయంతో 150 ఇల్లు కూల్చి వేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కూల్చి వేసిన ఇళ్ల స్థలాల ను అర్హతలేని పిన్నెల్లి అనుచరులకు కట్టబెట్టారని ఆరోపించారు. 2019 ఎన్నికల ముందు కూల్చి వేసిన ఇళ్ల స్థలాల గురించి తాము ప్రస్తావించగా ఒక్కొక్క ఇంటి నిర్మాణానికి 25 సిమెంట్ బస్తాలు ఇస్తానంటూ వాగ్దానం చేసిన విషయాన్ని వాళ్ళు తెలిపారు. ఆ సిమెంట్ కట్టలు కుడి కాలువ లో ఉన్నాయని వాటిని తీసుకువచ్చేందుకు ప్రోక్లెన్లు తీసుకురావాల్సిన ఆవశ్యకత ఉందంటూ వ్యంగంగా మాట్లాడారు. చాలామందికి ఈ ప్రాంతంలో ఇళ్ల స్థలాల పట్టాలు ఇచ్చారు కానీస్థలాలు ఇవ్వలేదని వారు వాపోయారు. స్పందించిన బ్రహ్మారెడ్డి పిన్నెల్లి సోదరులు ఇస్తానన్న సిమెంట్ కట్టలు మీ ఇంటి నిర్మాణానికి కాదని మీ సమాధుల నిర్మాణానికి అని అది మీరు గమనించలేకపోయారని అన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆజాద్ నగర్ ప్రాంతంలో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్ల స్థలాలు ఇవ్వడంతో పాటు కట్టించి ఇస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొమర దుర్గారావు ,యెనుముల కేశవరెడ్డి, ఓర్సు క్రాంతి కుమార్, నాగూర్ భాష , మైన, బుజ్జి, సురేష్, గురువారెడ్డి ,అంజిరెడ్డి, మదీన్ ,అనిల్, లాల్ తెలుగుదేశం ,జనసేన ,బిజెపి పార్టీ నాయకులు ,కార్యకర్తలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# టిడిపిలోకి భారీగా చేరికలు - ఖాళీ అవుతున్న గుడివాడ రూరల్ వైసిపి

జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి సుబ్రహ్మణ్యం. ఏప్రిల్.21. బిల్లపాడు గ్రామానికి చెందిన 100 మంది వైసీపీ కార్యకర్తలు - వెనిగండ్ల రాము సమక్షంలో టిడిపిలో చేరిక స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రాముకు మద్దతు తెలిపిన బిల్లపాడు, రిక్షా కాలనీ, మందపాడు న్యూ కాలనీకు చెందిన మహిళమ్మతల్లులు.మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మండల టిడిపి అధ్యక్షుడు వాసే మురళితో కలిసి వైసిపి కార్యకర్తలకు - పార్టీ కండువాలు కప్పుతు టిడిపిలోకి ఆహ్వానిచ్చిన రాము. బిల్లపాడు గ్రామస్తులు, మహిళలతో ముఖాముఖిగా మాట్లాడిన రాము. మోసగాడు ఎమ్మెల్యే నానిను ఓడిస్తామంటూ ప్రతిన బూనిన బిల్లపాడు వాసులు తమ ఇళ్ళకు వెళ్లాలంటే కనీసం నడిచేందుకు రోడ్లు కూడా సరిగ్గా లేవని ఆవేదన వ్యక్తం చేసిన మందపాడు న్యూ కాలనీవాసులు. అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామంలో త్రాగునీటి సమస్య పరిష్కరించాలని విజ్ఞప్తి చేసిన మహిళలు. గుడివాడ ప్రజల చైతన్యం ఏంటో ఈ ఎన్నికల్లో కచ్చితంగా తెలుస్తుంది - వేనిగండ్ల రాము బిల్లపాడు గ్రామ మహిళల పాయింట్స్ మా ఊరు బాగుపడాలని రాముకు మద్దతుగా నిలుస్తున్నాం. ప్రభుత్వం లేదు ఏమి చేయలేకపోతున్న అంటే గతంలో నమ్మి ఓట్లు వేసి కొడాలి నానిను గెలిపించాం. ప్రభుత్వం వచ్చి మంత్రి అయిన తర్వాత కూడా ఏమీ చేయకుండా, కనీసం మా సమస్య వినేందుకు కూడా ఆయనకు తీరిక లేకుండా పోయింది. తమ కష్టాలు పట్టించుకోని వ్యక్తికి మేమెందుకు ఓట్లు వెయ్యాలి, మా ఊరు ప్రచారానికి వచ్చినప్పుడు అంతా నిలదీస్తాం.వెనిగండ్ల రాము పాయింట్స్త్రాగునీటి సమస్య ఒకటి చాలు మాజీ ఎమ్మెల్యే కాబోతున్న వ్యక్తి రాజకీయంగా కనబడకుండా పోవడానికి.ఐదేళ్లు అధికారంలో ఉండి బాధ్యతగా చేయాల్సిన పనులను కూడా పట్టించుకోలేదంటే ఎమ్మెల్యే అహంకారం ఏ స్థాయిలో ఉందో అర్థమవుతుంది. ప్రజలకు మౌలిక వసతులు కల్పించడం అనేది ప్రజా ప్రతినిధుల కర్తవ్యం. మన భవిష్యత్తు మన చేతిల్లోనే ఉంది దుర్మార్గుడికి గుణపాఠం చెబితే ప్రజలకు మంచి రోజులు వస్తాయి.



చంద్రబాబు నాయకత్వంలో మేమంతా ప్రజల వెంటే ఉంటాము.గుడివాడ నియోజకవర్గంలో త్రాగునీటి సమస్య పరిష్కరించడమే తన తక్షణ కర్తవ్యం.కొసరు కొసరు పనులు చేస్తూ ప్రజలను ఓటు బ్యాంకుగా వాడుకోవడమే వైసిపి స్టాటజి.ప్రజల ఆకాంక్షల కంటే కూడా మెరుగ్గా పనిచేస్తాను ఇక నీ రాజకీయ జిమ్మిక్కులు ట్రిక్కులు పనిచేయవు.బిల్లపాడు గ్రామానికి చెందిన కర్రే వెంకటగిరి,వేముల శివ,వేములపల్లి భవానిల ఆధ్వర్యంలో మీసాల సూరిబాబు,కనపర్తి నాగమల్లేశ్వరరావు,తోటగిరి సాయి, కొమ్ము చంద్రశేఖర్ ,కల్లేపల్లి రామకృష్ణ ,లచ్చిబూతుల పార్వతి ,జన్ను వినయ్ ,బక్కా శివకుమార్ ,వేమూరి ఆంజనేయులు ,వడ్డే కోటేశ్వరిలతో పాటుగా మొత్తం వందమంది టిడిపిలో చేరిన వారిలో ఉన్నారు.ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకుడు తదితరులు పాల్గొన్నారు.





## మడ్డి అంజయ్య గౌడ్ కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన నాయకులు

యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్.21,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం నెమరగోముల గ్రామ వాస్తవ్యులు మడ్డి అంజయ్య గౌడ్ - రాణి గార్ల కుమార్తె నిఖిత - విక్రమ్ తేజ గౌడ్ ల వివాహం శ్రీ రస్తు కన్వెన్షన్ బగాయత్ ఫేస్-2 నాగోల్ రోడ్ ఉప్పల్లో జరిగింది.ఈ వివాహ వేడుకకు వేరువేరుగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన పిఎసిఎస్ చైర్మెన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ మెట్టు మోహన్ రెడ్డి నాయకులు పాలకూర జంగయ్య గౌడ్,ఆమిదాల శ్రీధర్ గౌడ్,కొలిచెలిమ ఐలయ్య,సుంకరి యాదిరెడ్డి,ఆమిదాల కృష్ణ గౌడ్,మడ్డి సురేష్ గౌడ్,కొలిచెలిమ వెంకటేష్, ఆమిదాల శివ గౌడ్,మడ్డి సంపత్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజాభిమానమే బలంగా చిరుమామిళ్ల మధుబాబు ఎన్నికల ప్రచారం

### అడుగు అడుగున హారతులు, జననీరాజనాలు

### దుర్గి మండలం అడిగోప్పల గ్రామంలో కొనసాగిన చిరుమామిళ్ల మధుబాబు ఎన్నికల ప్రచారం



జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 21, పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం, దుర్గి . దుర్గి మండలంలోని అడిగొప్పల గ్రామంలో చిరుమామిళ్ళ మధుబాబు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి తిరిగి టీడీపీ అధికారంలోకి రాగానే అమలు చేయబోయే సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. అలాగే సైకిల్ గుర్తుకు ఓటు వేసి లావు కృష్ణదేవరాయలు ని , జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ని ఆశీర్వదించాలని పిలుపునిచ్చారు. మాచర్ల అభివృద్ధి లావు కృష్ణదేవరాయలు, జూలకంటి బ్రహ్మానందరెడ్డి తోనే సాధ్యమని చిరుమామిళ్ల మధుబాబు అన్నారు . ఆయన వెంట పలువురు టీడీపీ,జనసేన నాయకులు, కార్యకర్తలు,అభిమానులు ఉన్నారు. చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా ఆయన గ్రామంలో టీడీపీ అభిమానులు ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొని కేక్ కట్ చేసి చంద్రబాబు నాయుడు కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



## తెలుగుదేశం పార్టీ తోనే రాష్ట్ర అభివృద్ధి

జన సముద్రం న్యూస్,21ఏప్రిల్,అనంతపురం. అనంతపురం అర్బన్ నియోజకవర్గం లో 35,36 వ డివిజన్ లలో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దగ్గుపాటి వెంకట ప్రసాద్ గారి కి మద్దతు గా ప్రచారం నిర్వహించి ప్రజలకు సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించిన మాజీ కార్పొరేటర్ పరిమి రాజారావు, చంద్ర దండు యువ నాయకుడు పరిమి చరణ్ ఈ కార్యక్రమంలో చంద్ర దండు నాయకులు, తెలుగుదేశం నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 24న జరుగనున్న జూలకంటి బ్రహ్మారెడ్డి నామినేషన్ ర్యాలీ కార్యక్రమం



జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 21, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, మాచర్ల. ఈనెల 24.4.2024 అనగా బుధవారం నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి బ్రహ్మానందరెడ్డి నామినేషన్ ర్యాలీ కార్యక్రమం జరుగుతుంది. కావున ఈ కార్యక్రమంలో ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులందరూ వేలాదిగా పాల్గొని విజయవంతం చేయవలసిందిగా పార్టీ నాయకులు కోరుతున్నారు. మాచర్ల పట్టణం శ్రీశైలం రోడ్డు లోని ఆంజనేయస్వామి దేవాలయం దగ్గర నుండి ఉదయం 10గం.లకు ర్యాలీ ప్రారంభం అవుతుందని పార్టీ వర్గాలు తెలిపాయి .

## ఏలూరు కూటమి పార్లమెంట్ అభ్యర్థి పుట్టా మహేష్ కుమార్ నామినేషన్ రూట్ మ్యాప్



జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ ఏప్రిల్ 21. 8:40 నిమిషములకు ఎంపీ అభ్యర్థి పుట్టా మహేష్ కుమార్ శాంతినగర్ వారి కార్యాలయం నుండి బయలుదేరుతారు. 9 గంటలకు పాత బస్టాండ్ దగ్గర అంబేద్కర్ బొమ్మ దగ్గర నుండి బయలుదేరి వసంత మహల్ సెంటర్ నుండి జ్యూట్ మిల్ సెంటర్ వరకు మరియు ఓవర్ బ్రిడ్జి పైనుండి ఫైర్ స్టేషన్ నుండి కలెక్టర్ ఆఫీస్ కు చేరుకుంటారు

## ఏలూరు పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా కారుమూరి సునీల్ కుమార్ గారి భారీ నామినేషన్ ర్యాలీ



జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ ఏప్రిల్ 21. ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గ ఎంపీ అభ్యర్థిగా ఏలూరు పాత బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం నుంచి భారీ ర్యాలీతో నామినేషన్ దాఖలు చేయబోతున్నారు.తేది : 23-04-2024ఉదయం 9:00 గంటలకుకావున వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి కారుమూరి సునీల్ కుమార్ గారికి మద్దతుగా నిలవాలని కోరుతున్నాం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గం



## పుష్పాలంకరణ, నూతన పట్టువస్త్రాల బహుకరణ కార్యక్రమంలో పాల్గొన్న గౌతమ్ రెడ్డి

జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 21, పల్నాడు జిల్లా,మాచర్ల నియోజకవర్గం, దుర్గి మండలం. మండలంలోని ధర్మవరం గ్రామానికి చెందిన వాసిరెడ్డి వారి పుష్పాలంకరణ మరియు నూతన పట్టు వస్త్రాలు బహుకరణ కార్యక్రమంలో మాచర్ల అసెంబ్లీ నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి జూలకంటి బ్రహ్మానంద రెడ్డి తనయుడు గౌతమ్ రెడ్డి పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## బంగారం కొనే వారికి కాస్త రిలీఫ్.. ఆదివారం గోల్డ్ రేట్స్ ఎలా ఉన్నాయంటే



ఆకాశమే హద్దుగా దూసుకుపోతున్నాయి బంగారం ధరలు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఆల్ టైమ్ రికార్డు ధరకు చేరకున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లో నెలకొన్న పరిస్థితులు, యుద్ధ నేపథ్యం కారణం ఏదైనా బంగారం ధర జెట్ స్పీడ్‌తో దూసుకుపోతోంది. తులం బంగారం ఏకంగా రూ. 75 వేలకు చేరువలో ఉంది. శనివారం రోజు కూడా బంగరం ధరలో..ఆకాశమే హద్దుగా దూసుకుపోతున్నాయి బంగారం ధరలు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఆల్ టైమ్ రికార్డు ధరకు చేరకున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లో నెలకొన్న పరిస్థితులు, యుద్ధ నేపథ్యం కారణం ఏదైనా బంగారం ధర జెట్ స్పీడ్‌తో దూసుకుపోతోంది. తులం బంగారం ఏకంగా రూ. 75 వేలకు చేరువలో ఉంది. శనివారం రోజు కూడా బంగరం ధరలో పెరుగుద కనిపించింది. అయితే ఆదివారం గోల్డ్ లవర్స్‌కి కాస్త ఊరటనిచ్చే వార్త వినిపించింది. బంగారం ధరలో పెరుగుదల కనిపించలేదు. ఆదివారం ఉదయం 6 గంటల వరకు బంగారం ధరలో ఎలాంటి మార్పు లేదు. మరి ఈరోజు దేశంలోని పలు ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో ఇప్పుడు చూద్దాం..

## రెండు మండలాల్లో... ఎన్డీఏ ఉమ్మడి ప్రచారంలో దూసుకుపోతున్న" ముక్క శిరీష రెడ్డి"

### ఎండను కూడా లెక్క చేయకుండా.. అలుపెరగని టిడిపి యువ నాయకురాలు "ముక్క శిరీష రెడ్డి వారు"...అనిత దీప్తి వారు








అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ ఏప్రిల్ 21 జన సముద్రం న్యూస్ అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరు నియోజకవర్గంలో ఓబుళవారిపల్లి మండలం గోవిందంపల్లి లో ప్రచారం లో భాగంగా గ్రామం కి విచ్చేసిన ఎన్డీఏ కూటమి అభ్యర్థి అరవ శ్రీధర్ కి మరియు, డేర్ అండ్ డైనమిక్ దేశం యువ నాయకుడు ముక్కా సాయి వికాస్ రెడ్డి వారి సతీమణి శిరీష రెడ్డి దంపతులకు ఘన స్వాగతం పలికిన గోవిందంపల్లి గ్రామ ప్రజలు మరియు ఓబుళవారిపల్లి మండల నాయకులు, మాజీ ఎంపీపీ వెంకటేశ్వరరాజు ముప్పాళ్ళ రాజశేఖర్ రాజు , నూకరాజు విజయ్ కుమార్, నూకరాజు సుబ్బా రాయుడు మాజీ సర్పంచ్, ధక్షరాజు శివప్రసాద్, దక్షరాజు సుబ్రహ్మణ్యం రాజు,ఏం ఈశ్వర రాజు, కంపరాజు ఆంజనేయరాజు, దక్షరాజు సుబ్రహ్మణ్యం రాజు, దక్షిరాజు వెంకట్రాజు, ఉప్పలపాటు సుబ్బరాయుడు రాజు,మరియు తదితరులు ఈ కార్యక్రమంలో బత్తిన వేణుగోపాల్ రెడ్డి, వాసుదేవ రెడ్డి,నారప్పరెడ్డి రాజారెడ్డి,మరియు వివిధ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు ప్రచారానికి పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### ఇంటింటి ప్రచారంలో దూసుకుపోతున్న కూటమి దళం చిట్వేల్ మండలంలో

నేతివారిపల్లి పంచాయతీ ఇంటింటి ప్రచారం లో భాగంగా ఎన్డీఏ కూటమి ప్రవేశపెట్టిన పథకాల గురించి ప్రజలకు వివరించిన ముక్కా రూపానంద రెడ్డి తనయుడు డేర్ అండ్ డైనమిక్ తెలుగుదేశం యువ నాయకుడు ముక్కా సాయి వికాస్ రెడ్డి వారి సతీమణి టిడిపి యువ నాయకురాలు శిరీష రెడ్డి ఈ కార్యక్రమంలో అనితా దీప్తి ,సర్పంచ్ గుండాల యాదవ్, మాజీ ఎంపీటీసీ మోరగాని బాబు యాదవ్, నాగయ్య యాదవ్, శేషాద్రి, చంద్రశేఖర్, సుబ్రహ్మణ్యం యాదవ్, మాజీ సర్పంచ్ శంకరయ్య యాదవ్, శివశంకర్, లారీ సుబ్బారాయుడు, గుత్తి నరసింహ, బాలు రామాంజనేయులు, ఎంపీటీసీ కిష్టయ్య యాదవ్, చెంగల్ రాయుడు యాదవ్, కమతం నాగరాజు, లాయర్ బాలాజీ, మాదాసు నరసింహ, ప్రతాపరెడ్డి, పవన్, లింగం శేఖర్, కదిరి శివ, లింగం ప్రసాదు, యరాశి రమేష్, శివయ్య, మల్లంపల్లి రాజా, ఆనంద్ ప్రసాద్, ఓబిలి గంగయ్య, రాచకొండ్ల నాగయ్య, జనసెన అమర్,లారీ సుబ్బారాయుడు,లారీ బాలాజీ, గుత్తి నరసింహ, మాదాసు నరసింహ, రామిశెట్టి నరసింహులు, చెంగల్ రాయుడు, ధనంజయ, శంకరయ్య, ఉత్తరాది శివకుమార్, సుబ్బరాయుడు, అనంతరాజుపేట రెడ్డి ప్రసాద్, మరియు ఎన్ డి ఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## టిడిపి లో చేరిన మాజీ ప్రజా ప్రతినిధులు




జనసముద్రంన్యూస్ ఏప్రిల్ 21, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, మాచర్ల టౌన్. మాచర్లలో నామినేషన్ల పర్వం మొదలవడంతో టిడిపిలోకి చేరిక పర్వం ఊపందుకుంది. మాచర్ల పట్టణానికి చెందిన పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు శనివారం ఎన్డీఏ కూటమి అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి సమక్షంలో కొందరు తెలుగుదేశం పార్టీలో చేరారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వీరికి పార్టీ కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలోకి చేరిన వారిలో మాజీ మున్సిపల్ చైర్మన్ పోలిశెట్టి శ్రీనివాసరావు, మా శ్రీ లక్ష్మీ చెన్నకేశవ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ 29వ వార్డు మాజీ కౌన్సిలర్ మేకపోతులు యల్లమంద , 14వ వార్డు మాజీ కౌన్సిలర్ గోపవరపు పూర్ణచంద్రరావు, 15వ వార్డు మాజీ కౌన్సిలర్ కొత్త మాసు చెన్నకేశవరావు, 22వ వార్డు మాజీ కౌన్సిలర్ జక్కుల కృష్ణయ్య , 13వ వార్డు మాజీ కౌన్సిలర్ ఇర్ల ఆంజనేయులు తదితరులు ఉన్నారు. తెలుగుదేశం పార్టీని అధికారులకు తీసుకువచ్చేందుకు కృషి చేస్తామని వారు తెలిపారు.

## వడ్డెర కులస్తుల పై పెట్టిన అక్రమ కేసులను ఖండించిన మాచర్ల వడ్డెర కులస్తులు




జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 21, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, మాచర్ల టౌన్. 13-04-2024 అనగా శనివారం విజయవాడ అజిత్ సింగ్ నగర్ లో వైసీపీ ప్రభుత్వానికి చెందిన జగన్ మోహన్ రెడ్డి కి గులక రాయి తగిలిందని వడ్డెర కులానికి చెందిన వేముల సతీష్ కుమార్,వేముల దుర్గారావు మీద జగన్ మెహన్ రెడ్డి అక్రమ కేసులు పెట్టడం జరిగింది. ఇదంతా జగన్ మెహన్ రెడ్డి ఆడుతున్న కొత్త డ్రామా. దీనిని మాచర్ల వడ్డెర కులానికి చెందిన టీడీపీ నాయకులు దీనిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆదివారం ప్రకటించారు .ఈ కార్యక్రమంలో టీడీపీ మాచర్ల పట్టణ అధ్యక్షుడు కొమెర దుర్గారావు, మంజుల వెంకటేశ్వర్లు, బండారు శ్రీను, మంజుల పెద్ద అంజి, కొమెర శివ,నల్లబోయిన బాలేశౌరి, కొమెర అనంతరాములు, రాష్ట్ర బీసీ సెల్ ఆర్గనైజ్ సెక్రెటరీ బత్తుల రమణ, మాచర్ల పట్టణ బిజెపి అధ్యక్షులు ఓర్సు క్రాంతికుమార్, పల్లపు రాజు, ఉప్పుతోళ్ళ ఆంజినేయులు, బత్తుల భవాని శంకర్, చల్లా హరి, కొమెర సాంబ, దేరంగుల వెంకటేష్, చల్లా రామకృష్ణ , దేరంగుల వెంకటేశ్వర్లు ,ఉప్పుతోళ్ళ చెన్న, ఉప్పుతోళ్ళ వెంకటేశ్వర్లు, ఉప్పతోళ్ళ ఏడుకొండలు, ఉప్పుతోళ్ళ పిచ్చయ్య, చల్లా రాజారత్నం, ఇర్ల సురేష్ పాల్గొన్నారు.

## ఇవిగో టాప్ మ్యూచువల్ ఫండ్స్.. వీటిల్లో పెట్టుబడులు పెడితే తిరుగుండదు




మీరు పెట్టుబడి పెట్టాలనుకుంటున్న ఫండ్ మార్కెట్ క్యాపిటలైజేషన్‌పై దృష్టి సారించి పథకాన్ని ఎంచుకోవడం కీలకం. ఈ నేపథ్యంలో ఏఎంఎఫ్ఐలో అందుబాటులో ఉన్న డేటా ప్రకారం గత పదేళ్లలో అత్యధికంగా పెరిగిన, లార్జ్ క్యాప్ స్పేస్‌లో మన దేశంలో బాగా రాబడిని అందించిన టాప్ 10మ్యూచువల్ ఫండ్ల జాబితాను మీకు అందిస్తున్నాం. ఇటీవల కాలంలో బాగా ప్రాచుర్యం పొందినవి మ్యూచువల్ ఫండ్స్. వీటిల్లో రిస్క్ ఉన్నా అధికశాతం మంది వీటిల్లో పెట్టుబడులు పెట్టేందుకు మొగ్గుచూపుతున్నారు. అందుకు ప్రధాన కారణం వాటిల్లో వచ్చే అధిక రాబడి. అయితే ఈ మ్యూచువల్ ఫండ్స్‌లో సరైన అవగాహన లేకుండా పెట్టుబడులు పెడితే మాత్రం అసలుకే మోసం వచ్చే పరిస్థితి కచ్చితంగా ఉంటుంది. అందుకే వీటిల్లో పెట్టుబడులు పెట్టే ముందే సమగ్రంగా స్కీమ్ డాక్యుమెంట్లు చదవడం, మార్కెట్‌పై అధ్యయనం చేయడం అవసరం. అలాగే మీరు పెట్టుబడి పెట్టాలనుకుంటున్న ఫండ్ మార్కెట్ క్యాపిటలైజేషన్‌పై దృష్టి సారించి పథకాన్ని ఎంచుకోవడం కీలకం. ఈ నేపథ్యంలో ఏఎంఎఫ్ఐలో అందుబాటులో ఉన్న డేటా ప్రకారం గత పదేళ్లలో అత్యధికంగా పెరిగిన, లార్జ్ క్యాప్ స్పేస్‌లో మన దేశంలో బాగా రాబడిని అందించిన టాప్ 10మ్యూచువల్ ఫండ్ల జాబితాను మీకు అందిస్తున్నాం. మీరు మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడులుపెట్టాలన్న ఆలోచనలో ఉంటే.. ఇది మీకు బాగా ఉపకరిస్తుంది. నిప్పాన్ ఇండియా లార్జ్ క్యాప్ ఫండ్.. నిప్పాన్ ఇండియా లార్జ్ క్యాప్ ఫండ్ ఒక సంవత్సరం వ్యవధిలో 17.92 శాతం రాబడితో అగ్రస్థానంలో ఉంది. ఇది దాని బెంచ్‌మార్క్ అయిన ఎస్అండ్‌పీ బీఎస్ఈ 100 టోటల్ రిటర్న్ ఇండెక్స్‌ను అధిగమించింది, అదే కాలంలో 14.51 శాతం లాభపడింది. ఈ ఫండ్ రూ.24,890.64 కోట్ల ఏయూఎంని కలిగి ఉంది. దీని ఎన్ఏవీ విలువ రూ. 85.9544. బరోడా బీఎన్‌పీ పారిబాస్ లార్జ్ క్యాప్ ఫండ్.. ఈ ఫండ్ ఏడాది వ్యవధిలో 17.08 శాతం రాబడిని ఇచ్చింది. అదే కాలంలో 14.41 శాతం లాభపడిన నిఫ్టీ 100 టోటల్ రిటర్న్ ఇండెక్స్‌ను అధిగమించింది. ఈ ఫండ్ రూ.1,867.85 కోట్ల ఏయూఎంని కలిగి ఉంది. దీని ఎన్ఏవీ విలువ రూ. 223.8115. మిరే అసెట్ లార్జ్ క్యాప్ ఫండ్.. ఏడాది వ్యవధిలో ఫండ్ 16.75 శాతం పెరిగింది. అదే కాలంలో 14.41 శాతం లాభపడిన నిఫ్టీ 100 టోటల్ రిటర్న్ ఇండెక్స్‌ను అధిగమించింది. ఈ ఫండ్ ఏయూఎం రూ. 37,460.66 కోట్లు. దీని ఎన్ఏవీ విలువ రూ. 106.8020. ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ బ్లూచిప్ ఫండ్.. ఏడాది వ్యవధిలో ఈ ఫండ్ 16.73 శాతం లాభపడింది. అదే కాలంలో 14.41 శాతం లాభపడిన నిఫ్టీ 100 టోటల్ రిటర్న్ ఇండెక్స్‌ను అధిగమించింది. ఈ ఫండ్ ఏయూఎం రూ. 52,953.88 కోట్లు. దీని ఎన్ఏవీ విలువ రూ. 103.2400. ఇన్వెస్కో ఇండియా లార్జ్‌క్యాప్ ఫండ్.. ఏడాది వ్యవధిలో ఫండ్ 16.52 శాతం పెరిగింది. అదే కాలంలో 14.41 శాతం లాభపడిన నిఫ్టీ 100 టోటల్ రిటర్న్ ఇండెక్స్‌ను అధిగమించింది. ఈ ఫండ్ రూ.994.48 కోట్ల ఏయూఎంని కలిగి ఉంది. దీని ఎన్ఏవీ విలువ రూ. 69.4700. ఎడెల్వీస్ లార్జ్ క్యాప్ ఫండ్.. ఎడెల్వీస్ లార్జ్ క్యాప్ ఫండ్ ఏడాది వ్యవధిలో 16.28 శాతం రాబడిని పొందింది. అదే కాలంలో 14.41 శాతం లాభపడిన నిఫ్టీ 100 టోటల్ రిటర్న్ ఇండెక్స్‌ను అధిగమించింది. ఈ ఫండ్ రూ.839.58 కోట్ల ఏయూఎంని కలిగి ఉంది. దీని ఎన్ఏవీ విలువ రూ. 83.5400.కెనరా రోబెకో బ్లూచిప్ ఈక్విటీ ఫండ్.. ఈ ఫండ్ ఒక సంవత్సరం వ్యవధిలో 16.22 శాతం రాబడి పెరిగింది. ఇది దాని బెంచ్‌మార్క్ అయిన ఎస్అండ్‌పీ బీఎస్ఈ 100 టోటల్ రిటర్న్ ఇండెక్స్‌ను అధిగమించింది, అదే కాలంలో 14.51 శాతం లాభపడింది. ఈ ఫండ్ రూ.12,492.41 కోట్ల ఏయూఎంని కలిగి ఉంది. దీని ఎన్ఏవీ విలువ రూ. 60.9100.ఎస్‌బీఐ బ్లూచిప్ ఫండ్.. ఈ ఫండ్ ఒక సంవత్సరం కాలంలో 16.18 శాతం పెరిగింది. ఇది దాని బెంచ్‌మార్క్ అయిన ఎస్అండ్‌పీ బీఎస్ఈ 100 టోటల్ రిటర్న్ ఇండెక్స్‌ను అధిగమించింది, అదే కాలంలో 14.51 శాతం లాభపడింది. ఈ ఫండ్ రూ.87.2220 కోట్ల ఏయూఎంని కలిగి ఉంది. దీని ఎన్ఏవీ విలువ రూ. 44,539.32.కోటక్ బ్లూచిప్ ఫండ్.. ఏడాది వ్యవధిలో ఈ ఫండ్ 16.07 శాతం లాభపడింది. అదే కాలంలో 14.41 శాతం లాభపడిన నిఫ్టీ 100 టోటల్ రిటర్న్ ఇండెక్స్‌ను అధిగమించింది. ఈ ఫండ్ రూ.551.7090 కోట్ల ఏయూఎంని కలిగి ఉంది. దీని ఎన్ఏవీ విలువ రూ.7,871.53.హెచ్‌డీఎఫ్‌సీ టాప్ 100 ఫండ్.. ఈ ఫండ్ ఏడాది వ్యవధిలో 15.32 శాతం రాబడిని పొందింది. అదే కాలంలో 14.41 శాతం లాభపడిన నిఫ్టీ 100 టోటల్ రిటర్న్ ఇండెక్స్‌ను అధిగమించింది. ఈ ఫండ్ రూ.1,090.4640 కోట్ల ఏయూఎంని కలిగి ఉంది. దీని ఎన్ఏవీ విలువ రూ. 32,162.45.ఆదిత్య బిర్లా సన్ లైఫ్ ఫ్రంట్‌లైన్ ఈక్విటీ ఫండ్.. ఆదిత్య బిర్లా సన్ లైఫ్ ఫ్రంట్‌లైన్ ఈక్విటీ ఫండ్ ఒక సంవత్సరం వ్యవధిలో 15.2 శాతం రాబడిని ఇచ్చింది.

# ఆగని డ్రాగన్ దురాశ

**ఇది ఆందోళన రేపే వార్త. తక్షణమే అడ్డుకట్ట వేయడానికి ఆలోచించాల్సిన వార్త. పొరుగు దేశం చైనా 'వాస్తవాధీన రేఖ' (ఎల్ఏసీ) వెంట తన వైపున మరో 175కు పైగా గ్రామాలను నిర్మిస్తోందట. మన అరుణాచల్ ప్రదేశ్‌కు అభిముఖంగా సాగుతున్న ఈ కొత్త నిర్మాణాలు ఇప్పటికే ఎల్ఏసీ వెంట డ్రాగన్ సాగించిన 628 'షియావోకాంగ్' (సంపన్న గ్రామాలు)కు అదనం. ఎల్ఏసీ వెంట తన బలం, బలగం పెంచుకొనేందుకు బీజింగ్ మరోసారి దుష్టపన్నాగం పన్నుతోంది.**



అభిజ్ఞవర్గాలను ఉటంకిస్తూ ఓ జాతీయ పత్రిక ప్రచురించిన ఈ కథనం సంచలనం రేపుతోంది. ఈశాన్యంలోని అరుణాచల్ ప్రదేశ్‌తో పాటు జమ్ము-కశ్మీర్‌లో లద్దాఖ్ ప్రాంతం వెంట కూడా చైనా వైపున కొత్త గ్రామాలు వెలుస్తున్నాయి. ఇది అత్యంత ఆందోళనకరమైన పరిణామం. వెరసి, రానురానూ ఎల్ఏసీ మరింత వివాదాస్పదం కానుంది. ఇది మన బలగాలు, స్థానికులు తక్షణం జోక్యం చేసుకోవాల్సిన అంశం. నిజానికి, వాస్తవాధీన రేఖ అనేది భూతలంపై స్పష్టంగా నిర్ణయించిన సరిహద్దు ఏమీ కాదు. చైనీయుల నియంత్రణలో ఉన్న భూభాగాన్నీ, భారత నియంత్రిత భూభాగాన్నీ వేరుపరచే ఊహాత్మక సరిహద్దు రేఖ. దీన్ని వాటంగా చేసుకొని, ఊహాత్మక సరిహద్దయిన ఎల్ఏసీ వెంట సైనిక సన్నద్ధతను పెంచుకోవాలనీ, ఆ క్రమంలో అక్కడ మరింత భూభాగంపై తమ హక్కును ప్రకటించుకోవా లనీ చైనా కుటిల ప్రయత్నం.

అందుకే, ఆ జగడాలమారి దేశం ఎల్ఏసీ వెంట తన వైపున గ్రామాలకు గ్రామాలు నిర్మిస్తూ వస్తోంది. దాదాపుగా 900 ఎల్ఏసీ గ్రామాలను నిర్మించాలనేది చైనా వ్యూహం. అందులో 200 దాకా గ్రామాలు భారత సరిహద్దుకు సమీపంలో కట్టాలని దాని ప్రయత్నం. ఆ భారీ ప్రయత్నంలో భాగమే ఇప్పుడీ కొత్త నిర్మాణాలు. ఆ గ్రామాలు ఇటు గస్తీ పాయింట్లుగా, అటు భారత్‌తో ఘర్షణ తలెత్తితే చేతికి అందివచ్చే సైనిక స్థావరాలుగా ఉపకరిస్తాయనేది బీజింగ్ ఎత్తుగడ. చైనా సైనిక వ్యూహం మాట అటుంచితే, కొత్త ఆవాసాలతో అనేక దీర్ఘకాలిక ప్రభావాలున్నాయి. అది మన దేశాన్ని మరింత కలవరపెడుతోంది. గమనిస్తే, భారత – చైనాల మధ్య 2005 నాటి 'సరి హద్దు రక్షణ సహకార ఒప్పందం' (బీడీసీఏ) ఉంది. "సరిహద్దు ప్రాంతాల్లో స్థిరపడ్డ ప్రజానీకం ప్రయోజనాలను ఇరుపక్షాలూ సంరక్షించాలి" అని బీడీసీఏలోని ఏడో ఆర్టికల్ పేర్కొంటోంది.

ఎప్పుడైనా ఎల్ఏసీని కచ్చితంగా నిర్ణయించాల్సిన పరిస్థితి వస్తే, అప్పటికి జనావాసాలైన ఈ కొత్త గ్రామాలను కదిలించడానికి వీలుండదు. ఆ అంశాన్ని అడ్డం పెట్టుకోవాలనేది డ్రాగన్ దురా లోచన. అలా తన ప్రాదేశిక హక్కుల వాదనకు బలం చేకూర్చేలా ఈ కొత్త గ్రామాలు, అక్కడ తెచ్చి పెట్టిన జనాభాను వాడుకోవాలనేది దాని పన్నాగం. చైనా వైపు కడుతున్న ఈ కొత్త గ్రామాలకు ఎదురుగా భారత్ వైపున కూడా గ్రామాలు లేకపోలేదు. అయితే, వాటిలో జన సంఖ్య అంతంత మాత్రమే!

విస్తరణ కాంక్షతో ఊగుతున్న చైనా ఈ గ్రామాల నిర్మాణంతో ఆగడం లేదు. టిబెట్‌లో, ఎల్ఏసీ సమీప ప్రాంతాల్లో పెద్దయెత్తున ప్రాథమిక వసతి కల్పన ప్రాజెక్టులను చేపడుతోంది. ఇప్పటికే తన 14వ పంచవర్ష ప్రణాళిక (2021 –25)లో భాగంగా సిచువాన్ – టిబెట్ రైల్వేలైను సహా హైస్పీడ్ రైల్వే వ్యవస్థను విస్తరించే పని పెట్టుకుంది. అలాగే, వాస్తవాధీన రేఖ వెంట, భారత భూభాగానికి సమాంతరంగా సాగే రెండు జాతీయ రహదారులను (J-219, J-318) అప్‌గ్రేడ్ చేసే పనులూ కూడా ఆ ప్రణాళికలో భాగమే. వాటిలో ఒకటి (J-219) లద్దాఖ్, హిమాచల్ ప్రదేశ్‌లకు ఎదురుగా ఉంటే, మరొకటి (J-318) అరుణాచల్ ప్రదేశ్, సిక్కిమ్‌లకు అభిముఖమైనది కావడం గమనార్హం.

తద్వారా ఒకపక్క టిబెట్‌ను తమలో భాగంగా ప్రచారం చేసుకోవడం, మరోపక్క ప్రాథమిక వసతుల పెంపు అనే రెండూ చైనా పెట్టుకున్న లక్ష్యాలు. అసలు 1959 మార్చి 28న దలైలామా నేతృత్వంలోని టిబెటన్ ప్రభుత్వాన్ని అక్రమంగా రద్దు చేసి, టిబెట్‌ను ఆక్రమించుకున్న చరిత్ర బీజింగ్‌ది. కానీ, మొన్న షిజాంగ్ (టిబెట్)లో ప్రజాస్వామ్య సంస్కరణకు 65వ వార్షికోత్సవం అంటూ ఎల్ఏసీ వెంట డ్రాగన్ సంబరాలు జరపడం ప్రపంచాన్ని తప్పుదోవ పట్టించే ప్రయత్నమే! టిబెట్ నుంచి తైవాన్ దాకా అన్నీ తమవేననే డ్రాగన్ రాజ్య విస్తరణ వాదం ప్రపంచానికి కొత్త కాదు. చైనా సాగిస్తున్న ఈ కొత్త గ్రామాల నిర్మాణం నాటకాన్ని సైతం భారత్ గతంలోనే గమనించకపోలేదు. అందుకనే ఆ జనావాసాలను బీడీసీఏ కింద సరిహద్దు చర్చల నుంచి మినహాయించా లని తేల్చిచెప్పింది. డ్రాగన్ మాత్రం తన వంకర బుద్ధి వదులుకోలేదు. భారత్‌లోని లద్దాఖ్‌కు అభి ముఖంగా తాను చట్టవిరుద్ధంగా దురాక్రమణ చేసిన ప్రాంతాల్లోనూ చకచకా గ్రామాలు కట్టే పని చేస్తూనే ఉంది. ఇందుకు ప్రతిగా మన దేశం ఎదురుదాడికి దిగింది. 'సచేతన గ్రామాల పథకం' పేర ఆ సరిహద్దులోని మన జనావాసాలను ఏడాది పొడుగూతా జనంతో ఉండే ఆధునిక పర్యాటక ఆకర్షణలుగా మార్చాలని ప్రయత్నిస్తోంది. అయితే అదింకా పూర్తి కాలేదు. పనులు సాగుతూనే ఉన్నాయి.

తరచూ కయ్యానికి కాలుదువ్వే చైనాకు ముకుతాడు వేయడానికి మనం చేయాల్సినవి ఇంకా చాలానే ఉన్నాయి. క్లిష్టమైన హిమాలయ ప్రాంతాల్లో మనం మనవైపు నిర్మిస్తున్న గ్రామాలు సైతం నిర్మానుష్యంగా మిగలకుండా స్థానిక ప్రజలు ఆవాసం ఉండేలా చూడాలి. దురాక్రమణలు జరగకుండా ఉండాలంటే, స్థానికులు ప్రతి ఒక్కరిలో తామే సరిహద్దును కాపాడే సైనికులమనే భావన కల్పించాలి. మాతృభూమి పరిరక్షణ స్ఫూర్తి రగిలించాలి. అది జరగాలంటే, ముందుగా లద్దాఖ్ లాంటి ప్రాంతాల్లో నిరసన తెలుపుతున్న ప్రజానీకపు న్యాయమైన కోరికలను మన్నించాలి. ప్రాంతీయ సంస్కృతి, ఆకాంక్షలకు అనుగుణంగా మన ఢిల్లీ పాలకులు వ్యవహరించాలి. సొంత ఇంటిని చక్కదిద్దు కొని, పొరుగు ప్రత్యర్థిపై పోరాడే క్రమంలో దేశ ప్రయోజనాల దృష్ట్యా అన్ని పక్షాలూ కలసిరావాలి.

# వికృతచర్యతో విద్యావ్యవస్థకు పాతర

గతంలో ఎన్నడూ లేనివిధంగా ఆంధ్రప్రదేశ్‌లో విద్యావ్యవస్థను ప్రభుత్వమే నిర్వీర్యం చేస్తోంది. విద్యారంగం అభివృద్ధి చెందితేనే సామాజిక చైతన్యం వికసిస్తుంది, విలువలు పరిరక్షించబడతాయి. వైసీపీ ప్రభుత్వం వచ్చాక విద్యావ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమైపోయి చిన్నారుల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారింది. పాఠశాలల విలీనం, బెస్ట్ అవైలబుల్ స్కూళ్ల రద్దు, మధ్యాహ్న భోజన పథకం అస్తవ్యస్తం, బడ్జెట్‌లో అరకొర కేటాయింపులు, బోధన, బోధనేతర సిబ్బంది నియామకాల్లో అలసత్వం, మౌలికసౌకర్యాల గురించి పట్టించుకోకపోవడం వంటివి విద్యారంగానికి శాపంగా మారాయి. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ పేదపిల్లలు ఉన్నత చదువులకు వెళ్లేలా చేశాం, ప్రభుత్వబడుల్లో ఆణిముత్యాల్ని తీర్చిదిద్దే విద్యావిధానాన్ని తీసుకొచ్చాం అని చాటుకుంటూనే ఈ ప్రభుత్వం బడులకు తాళాలు వేసి పేదపిల్లల చదువులను చట్టుబండలు చేసింది. గత ఏడాదితో పోల్చితే ఈ సంవత్సరం విద్యార్థులకు అందించే ట్యాబుల్లో పాలకులు 25,379 ట్యాబులను కోతపెట్టారు. బహిరంగ మార్కెట్లో ఒక్కో ట్యాబ్ ధర రూ.11,200లు మాత్రమే ఉంటే, రూ.15,500లకు కొన్నట్టు లెక్కలు చూపించి గడచిన రెండేళ్లలో రూ.470 కోట్లు కమీషన్లు కొట్టేశారు. నాడు%--%నేడు పేరుతో, ప్రభుత్వ పాఠశాలలకు రంగులేసే నెపంతో, ఇతర పనులు చేసినట్టు చెప్పి రూ.3వేల కోట్లు దోచుకున్నారు. పాఠశాల ప్రాంగణాల్లో రైతుభరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి హైకోర్టుతో మొట్టికాయలు వేయించుకున్నారు. గతంలో చంద్రబాబు ప్రభుత్వం బెస్ట్ అవైలబుల్ స్కూళ్లు ఏర్పాటుచేసి 2,45,000 మంది ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తే, జగన్ సర్కార్ ఏకంగా ఆ పథకాన్నే రద్దు చేయడం తెలివిమాలిన చర్య. దీనికి తోడు టీచర్ల కొరత, పాఠ్యపుస్తకాల కొరత, బట్టల కొరత, తాగునీటి కొరత.. ఇలా అన్నిరకాల కొరతలతో విద్యావ్యవస్థను అధఃపాతాళానికి నెట్టేసింది. గత ఏడాది రాష్ట్రవ్యాప్తంగా 1,73,416 మంది విద్యార్థులు మధ్యలోనే చదువు మానేశారు. పెత్తందారీ విధానం రూపుమాపడం అంటే పేదపిల్లలు చదువుకునే ప్రభుత్వ పాఠశాలలు మూసి వేయడమా? ప్రైవేటుబడులతో పోటీపడటం అంటే ప్రాథమిక పాఠశాలలకు తాళాలు వేయడమా? పేదవిద్యార్థులను ప్రాథమిక విద్యకు దూరం చేయడమే వారిని అభ్యున్నతివైపు నడిపించడమా? దాదాపు 9 వేల ప్రాథమిక పాఠశాలల్లో ఒక్కొక్క టీచర్ మాత్రమే ఉన్నారు. ఏ రాష్ట్రంలోనూ లేనన్ని సంక్షేమహాస్టళ్ళు మనరాష్ట్రంలో ఉన్నా వాటిలోని వసతులు పరమ అధ్వానంగా ఉండడంతో విద్యార్థుల శాతం తగ్గిపోతోంది. ప్రభుత్వం ఇచ్చే ఛార్జీలు సరిపోక హాస్టల్ విద్యార్థులు రోడ్డెక్కుతున్నారు. రాష్ట్రంలో 10 లక్షలకు పైగా నిరుద్యోగులు డీఎస్సీ నోటిఫికేషన్ కోసం సంవత్సరాలుగా ఎదురుచూస్తుంటే ఎన్నికలు వస్తున్నాయని ఆగమేఘాల మీద ఉపాధ్యాయ ఎంపిక ప్రక్రియను ప్రకటించి కేవలం 6,100 పోస్టులకు మాత్రమే నోటిఫికేషన్ విడుదల చేశారు. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అయిదేళ్లుగా ఒక్క డీఎస్సీ నిర్వహించలేదు. నీతి ఆయోగ్ నివేదిక ప్రకారం విద్యారంగంలో 3వ స్థానంలో ఉన్న రాష్ట్రం 19వ స్థానానికి దిగజారిపోయింది. రాష్ట్ర చరిత్రలోనే మొట్టమొదటిసారిగా పదోతరగతి ఫలితాల్లో కేవలం 64.02 శాతం ఉత్తీర్ణత సాధించడం సిగ్గుచేటైన విషయం. చంద్రబాబు తన హయాంలో ప్రతి గ్రామంలో కనీసం ఒక ప్రాథమిక పాఠశాల, ప్రతి మూడు కిలోమీటర్ల పరిధిలో ఒక మాధ్యమిక పాఠశాల, ప్రతి ఐదు కిలోమీటర్ల పరిధిలో ఒక ఉన్నత పాఠశాల ఏర్పాటు చేయగా ప్రస్తుత సర్కార్ నూతన విద్యావిధానం పేరిట 11వేల ప్రభుత్వ పాఠశాలలను మూసివేస్తోంది. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గిందని, 3, 4, 5 తరగతుల విలీనంతో ఒకే ఒక ఉపాధ్యాయుడు ఉండే బడుల సంఖ్య భారీగా పెరిగిందని స్వయంగా కేంద్ర విద్యాశాఖ పార్లమెంట్‌లోనే సమాధానమిచ్చింది. ఆంగ్లంతో పోలిస్తే మాతృభాష తెలుగును చదవడంలో ఏపీ విద్యార్థులు వెనుకబడిపోయారని ప్రముఖ అధ్యయన సంస్థ యాన్యువల్ స్టేటస్ ఆఫ్ ఎడ్యుకేషన్ రిపోర్ట్(అసర్) విడుదల చేసిన వార్షిక విద్యాస్థితి నివేదిక-2022లో ఈ విషయాన్ని వెల్లడించింది. డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్, ట్రిపుల్ ఐటీ, ఇతర కోర్సులు పూర్తిచేసిన దాదాపు 2 లక్షల మందికి పైగా విద్యార్థులకు ప్రభుత్వం సర్టిఫికెట్లు ఇవ్వలేదు. దీంతో ఉన్నతవిద్య చదివే అవకాశం కోల్పోయి, ఉద్యోగావకాశాలు కోల్పోయి వేలాదిమంది విద్యార్థుల భవిష్యత్ అగమ్యగోచరమైపోయింది. ప్రైవేట్, ఎయిడెడ్, అన్‌ఎయిడెడ్ కళాశాలల్లో చదివే పీజీ విద్యార్థులకు 2020%--%21 విద్యా సంవత్సరం నుంచి జగనన్న విద్యాదీవెన, వసతిదీవెన నిలిపివేస్తూ జీవోను విడుదల చేశారు. 1.7 లక్షల మంది పీజీ విద్యార్థుల్లో 80 శాతం మందికి ఈ రెండు దీవెనలు రద్దుచేయడం ద్వారా రూ.600 కోట్లు ఆదా చేసుకున్నారు. ఆ చర్యతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, అగ్రవర్ణ పేద విద్యార్థుల ఉన్నత చదువుల కలను చెరిపివేశారు. ప్రభుత్వం తీసుకుంటున్న ఇలాంటి వికృతచర్యలతో విద్యారంగం ఉనికినే కోల్పోయే ప్రమాదాన్ని ఎదుర్కొంటోంది. ఏ దేశ విద్యారంగం ప్రగతిపథంలో పయనిస్తుందో ఆ దేశం అభివృద్ధి దిశగా పయనిస్తుందనడంలో సందేహం లేదు. అలాంటి విధ్వంసం చేస్తున్న పాలనకు ఇప్పటికైనా ముగింపు పలకాలి.

## సంపాదకీయం



# సుప్రీమ్ తేల్చిన ప్రత్యేక హక్కు

**ఇది చరిత్రాత్మక తీర్పు. ప్రభుత్వ విధానాలపై ప్రభావం చూపగల తీర్పు. "పర్యావరణ మార్పుల దుష్ప్రభావం నుంచి విముక్తి"ని సైతం ప్రత్యేకమైన ప్రాథమిక హక్కుగా భారత సర్వోన్నత న్యాయస్థానం తొలిసారిగా గుర్తించింది. రాజ్యాంగం కల్పించిన సమానత్వపు హక్కు (ఆర్టికల్ 14), వ్యక్తిగత స్వేచ్ఛ, జీవించే హక్కు (ఆర్టికల్ 21)ల విస్తృత పరిధిలోకే అదీ వస్తుందంటూ గత వారం సుప్రీమ్ పేర్కొనడం విశేషం.**

గ్రేట్ ఇండియన్ బస్టర్డ్ (బట్టమేక పిట్ట), లెస్సర్ ఫ్లోరికాన్ (గడ్డి నెమలి) లాంటి అంతరిస్తున్న పక్షుల పరిరక్షణకు సంబంధించిన ఓ కేసు విచారణలో కోర్ట్ ఈ కీలక వ్యాఖ్యలు చేసింది. పక్షులను కాపాడడం, పర్యావరణ పరిరక్షణ... రెండూ కీలకమైన లక్ష్యాలంటూనే, ఒకదాని కోసం మరొకదాన్ని బలి చేయకుండా సమగ్ర వైఖరిని అవలంబించడం అవసరమని స్పష్టం చేసింది. పర్యావరణ మార్పులపై ఉదాసీనంగా ఉన్న పాలకులకు బాధ్యతను గుర్తు చేసింది.

గతంలోకి వెళితే, పక్షుల రక్షణ కోసం 2021లో గుజరాత్, రాజస్థాన్‌లలోని 99 వేల చదరపు కి.మీ.ల పైగా ప్రాంతంలో ఎత్తైన విద్యుత్ లైన్లపై సుప్రీమ్ ధర్మాసనం పూర్తి నిషేధం విధించింది. సౌరఫలకాల ప్రాజెక్టుల వద్ద వేసిన ఎత్తైన వైర్లకు తగిలి పక్షులు మరణిస్తుండడంతో ఈ వివాదం రేగి, నిషేధం దాకా వచ్చింది. అయితే సౌర, పవన విద్యుచ్ఛక్తికి అవకాశం ఉన్న ప్రాంతంలో భూగర్భ విద్యుత్ కేబుళ్ళనే అనుమతిస్తే, స్వచ్ఛ ఇంధన లక్ష్యాలలో భారత్ వెనుకబడుతుందని కోర్ట్ తాజాగా భావించింది.

పర్యావరణంపై ప్రపంచ ప్రయత్నాలకు అది అవరోధమనీ, పైపెచ్చు జీవించే హక్కు, సమానత్వపు హక్కు, ఇంధనం అందుబాటు లాంటి ప్రాథమిక హక్కులకు ముప్పు అనీ అభిప్రాయ పడింది. పక్షులను రక్షిస్తూనే, పర్యావరణాన్ని పరిరక్షించేలా సమతూకం పాటించడంపై దృష్టి పెట్టా లంటూ, విద్యుత్‌లైన్లపై ఏకపక్ష నిషేధాన్ని తొలగించింది. మార్చి 21న ఈ ఉత్తర్విచ్చినా శనివారం మొత్తం తీర్పును అప్‌లోడ్ చేయడంతో పర్యావరణంపై జడ్జీల విస్తృత చర్చ బయటకొచ్చింది.

ముగ్గురు న్యాయమూర్తుల ధర్మాసనం తన తీర్పులో భాగంగా చేసిన వ్యాఖ్యలు దీర్ఘకాలిక ప్రభావం చూపనున్నాయి. పర్యావరణ మార్పులపై భారత్‌లో చట్టం లేనంత మాత్రాన వాటి దుష్ప్ర భావాల నుంచి భద్రతకు భారతీయులకు హక్కు లేదని కాదు అని కోర్ట్ కుండబద్దలు కొట్టింది. పర్యావరణ మార్పుతో సమానత్వపు హక్కుపై ఎంత ప్రభావం ఉంటుందో సోదాహరణంగా చర్చించింది. పర్యావరణ మార్పు వల్ల ఒకచోట తిండికీ, నీటికీ కొరత ఏర్పడితే ధనికుల కన్నా బీదలపై ఎక్కువ ప్రభావం చూపుతుందనీ, సమానత్వపు హక్కనే భావనే దెబ్బతింటుందనీ విశదీకరించడం విశేషం. క్లైమేట్ ఛేంజ్‌కూ, మానవ హక్కులకూ ఉన్న సంబంధాన్ని ప్యారిస్ ఒప్పందం గతంలోనే గుర్తించింది. అంతర్జాతీయ చట్టాల కింద గ్రీన్‌హౌస్ వాయువుల్ని తగ్గిస్తూనే, ఆరోగ్య వాతావరణంలో జీవించడానికి ప్రజలకున్న ప్రాథమిక హక్కును కాపాడాలని సుప్రీమ్ పేర్కొనడం కీలకాంశం. ఇది స్వాగతించాల్సిన విషయం. ఆ మాటకొస్తే పర్యావరణ పరిరక్షణను హక్కుల కోణంలో నుంచి వ్యాఖ్యానించడం సుప్రీమ్ చాలాకాలంగా చేస్తున్నదే. కాలుష్యరహిత వాతావరణంలో బతకడమ నేది జీవించే హక్కులో భాగమని దశాబ్దాల క్రితమే పేర్కొంది. స్వచ్ఛమైన నీరు, గాలి అనేవి ప్రజల హక్కు అని గత నెలలోనూ వ్యాఖ్యానించింది. తాజా తీర్పు వాటికి కొనసాగింపు.అయితే, దేశంలోని కోట్లాది ప్రజానీకాన్ని పర్యావరణ దుష్ప్రభావాల నుంచి విముక్తం చేసేలా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవడానికి ఈ కొత్త తీర్పు అయినా పూనిక నిస్తుందా అన్నది ప్రశ్న. అసలు స్వచ్ఛమైన, ఆరోగ్య కరమైన వాతావరణంలో బ్రతికే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంది. కానీ, వనరుల దుర్వినియోగం, మార్కెట్ శక్తుల ప్రకృతి విధ్వంసం, పెరిగిపోతున్న వినిమయవాదం ప్రాణాల మీదకు తెస్తోంది. తెలిసైనా, తెలియకైనా అలా పర్యావరణ హాని చేయడమంటే మనిషి జీవించే హక్కును నిరాకరించడమే! జీవితాలనూ, జీవనోపాధినీ దెబ్బ తీస్తున్న ఈ పరిస్థితులు మానవాళి ఉనికికే ఎదురైన సవాళ్ళు. పైపెచ్చు, ధనికులతో పోలిస్తే దారితెన్నూ లేని బీదసాదలపై ఈ ప్రభావం అధికమని అందరూ అంగీకరిస్తున్నదే. ఆ పరిస్థితులు కొనసాగరాదన్నదే సుప్రీమ్ ఆదేశం అందిస్తున్న సందేశం. వర్షపాతాల్లో మార్పులు, వేళ కాని వేళ వడగాడ్పులు రాగల కాలంలో మరింత పెరగనున్నాయని ప్రపంచ సంస్థలు భారత్‌ను ఇప్పటికే హెచ్చరించాయి. హిమానీనదాలు కరుగుతున్నా, సముద్రమట్టాలు పెరుగుతున్నా, రాజధానిలోనే స్వచ్ఛమైన గాలి కరవైనా అవేవీ పాలకులకు ప్రాధాన్యాలుగా కనపడక పోవడం దౌర్భాగ్యం. ఆ తలనొప్పి విద్యావేత్తలు, ఉద్యమ కారులు, పౌరసమాజ బృందాలదేనని పొరబడుతున్న వేళ సుప్రీమ్ తీర్పు చెంపపెట్టు. పర్యావరణ పరిరక్షణను గాలికొదిలేసి, ప్రభుత్వాలు చేపడుతున్న అనేక విధానాలు ఇవాళ ప్రజల పాలిట శాపంగా మారుతున్నాయనేది నిష్ఠురసత్యం. దానికి తోడు కనీస స్పృహ లేకుండా నేల, నింగి, గాలి, నీరును కలుషితం చేయడంలో అందరం పోటీలు పడుతున్నాం.

## టిల్లన్న ఓటీటీ ఎంట్రీ డేట్ ఫైనల్.. టిల్లు 2 ఫన్ రైడ్‌కు రెడీనా..?



టాలీవుడ్ సూపర్ హిట్ ఫ్రాంచైజీల జాబితాలో డీజే టిల్లు తొలి స్థానంలో నిలుస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. యువ హీరో సిద్దు జొన్నలగడ్డ హీరోగా డీజే టిల్లుకు సీక్వెల్‌గా నటించిన చిత్రం టిల్లు 2 . నరుడా డోనరుడా ఫేం మల్లిక్‌రామ్ దర్శకత్వం వహించాడు. ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో మార్చి 29న విడుదలైన టిల్లు 2 వరల్డ్ వైడ్ బాక్సాఫీస్ వద్ద తొలి రోజు నుంచి మంచి వసూళ్లు రాబడుతూ.. నిర్మాతలకు కాసుల వర్షం కురిపిస్తోంది. స్టార్ భాయ్ టిల్లు అన్‌స్టాపబుల్ జర్నీతో రూ.125 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టి టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తున్నాడు. థియేటర్లలో తన హవా ఏంటో చూపిస్తున్న టిల్లన్న ఇక డిజిటల్ ప్లాట్‌ఫాంలో సందడి చేసేందుకు రెడీ అయ్యాడు. పాపులర్ స్ట్రీమింగ్ ప్లాట్‌ఫాం నెట్‌ఫ్లిక్స్‌లో ఏప్రిల్ 26న ప్రీమియర్ కానుంది. తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో అందుబాటులో ఉండనుంది. డబ్బింగ్ వెర్షన్‌తో అన్ని భాషల ప్రేక్షకులకు టిల్లు ఫన్ రైడ్ అందించేందుకు నిర్మాతలు సిద్ధమవడంతో.. ఇక టిల్లు రేంజ్ ఇండియావైడ్‌గా పెరిగిపోనున్నట్టు చెప్పకనే చెబుతోంది. మరి ఓటీటీలో టిల్లన్న ఎంటర్‌టైన్‌మెంట్‌కు ఎంతమంది ఫిదా అవుతారనే చూడాలి. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్‌తో అసోసియేట్ అవుతూ నిర్మించిన ఈ చిత్రానికి రామ్ మిర్యాల సంగీతం అందించాడు. ఈ చిత్రంలో మురళీధర్ గౌడ్, ప్రణీత్ రెడ్డి ఇతర కీలక పాత్రలు పోషించారు. క్లైమాక్స్ షాకింగ్‌గా ఉండటమే కాదు.. ప్రేక్షకులంతా స్టన్ అవడం గ్యారంటీ అని సిద్దు జొన్నలగడ్డ ముందుగా చెప్పినట్టుగానే ఆ మ్యాజిక్‌ను రిపీట్ చేస్తూ.. మరోసారి టిల్లు 3తో వినోదాన్ని అందించేందుకు రెడీ అవుతున్నట్టు ఓపెన్ ఎండింగ్ ఇచ్చి.. మూవీ లవర్స్‌లో మరింత జోష్ నింపుతున్నాడు.

## ఓటీటీలోనూ విశ్వక్‌సేన్ గామికి సూపర్ క్రేజ్..



టాలీవుడ్ మాస్ కా దాస్ విశ్వక్‌సేన్ ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ ప్రాజెక్టుల్లో నుంచి ఇటీవలే విడుదలైంది లాంగ్ టైం పెండింగ్ ప్రాజెక్ట్ గామి . యూనిక్ స్టోరీ టెల్లర్‌గా అడ్వెంచరస్ ఫాంటసీ నేపథ్యంలో తెరకెక్కిన ఈ మూవీ మార్చి 8న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదలైంది. థియేటర్లలో అద్భుతమైన స్పందన రాబట్టుకున్న గామి ఇటీవలే ఓటీటీలోకి కూడా ఎంట్రీ ఇచ్చిందని తెలిసిందే. పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాంలో గామి 100 మిలియన్ స్ట్రీమింగ్ మినిట్స్‌తో రన్ అవుతూ.. ప్రస్తుతం జాతీయ స్థాయిలో ట్రెండింగ్ అవుతోంది. గామి తమిళం, తెలుగు, కన్నడ భాషల్లో స్ట్రీమింగ్ అవుతోంది. ఈ చిత్రంలో విశ్వక్‌సేన్ అఘోరాగా కనిపించగా.. చాందినీ చౌదరి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించింది. ఈ చిత్రంలో ఎంజీ అభినయ, మహ్మద్ సమద్, దయానంద్ రెడ్డి, హారికా ఇతర కీలక పాత్రల్లో నటించారు. వీ సెల్యూలాయిడ్ సమర్పణలో కార్తీక్ శబరీష్ ఈ చిత్రాన్ని నిర్మించారు. గామి ఫస్ట్ లుక్ పోస్టర్, ట్రైలర్, ప్రమోషనల్ కంటెంట్‌తో సినిమాపై క్యూరియాసిటీ పెంచాయనడంలో ఎలాంటి సందేహం లేదు.విశ్వక్‌సేన్ ప్రస్తుతం రవితేజ ముళ్లపూడి (డెబ్యూ) దర్శకత్వంలో విశ్వక్ సేన్ 10లో నటిస్తున్నాడు. ఈ చిత్రంలో మీనాక్షి చౌదరి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. హై ఫోర్స్ ఇంజిన్ త్వరలోనే షురూ అవుతుంది. ఫన్ రైడ్ కోసం రెడీగా ఉండండి..అంటూ మేకర్స్ లాంఛ్ చేసిన పోస్టర్లు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఈ చిత్రాన్ని ఎస్ఆర్‌టీ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రామ్ తల్లూరి నిర్మిస్తున్నారు. మరోవైపు ఛల్ మోహన్ రంగ ఫేం కృష్ణ చైతన్య దర్శకత్వంలో విశ్వక్ సేన్ 11 ప్రాజెక్ట్ గ్యాంగ్స్ ఆఫ్ గోదావరిలో నటిస్తున్నాడు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార సంస్థ బ్యానర్‌తో కలిసి ఫార్చ్యూన్ ఫోర్ బ్యానర్‌పై తెరకెక్కిస్తున్న ఈ ప్రాజెక్ట్‌లో నేహా శెట్టి, అంజలి ఫీ మేల్ లీడ్ రోల్స్ లో నటిస్తున్నారు.



## అశోకుని రహస్య శాసనం మిరాయ్

"హను-మాన్' హీరోగా నా బాధ్యత పెంచింది. అందుకే జాగ్రత్తగా కథను ఎంచుకొని ఈ సినిమా చేస్తున్నాను. ఇందులో నన్ను యోధుడిగా చూపించబోతున్నాడు దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని. ఆరు నెలల ముందే సినిమా మొదలుపెట్టాం' అని కథానాయకుడు తేజ సజ్జా తెలిపారు. ఆయన హీరోగా కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్న చిత్రం 'మిరాయ్'. 'సూపర్ యోధ' ఉపశీర్షిక. వచ్చే ఏడాది ఏప్రిల్ 18న పాన్ వరల్డ్ స్థాయిలో సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా గురువారం ఈ సినిమా గ్లింప్స్‌ని ప్రముఖ నిర్మాత డి.సురేష్‌బాబు విడుదల చేసి చిత్ర యూనిట్‌కి శుభాకాంక్షలు అందించారు. 'అశోకుని కాలంలోని రహస్య శాసనం 'మిరాయ్'. కొందరు దాన్ని కాపాడుతుంటారు. ఆ శాసనానికీ, ఈ కథకూ సంబంధం ఏంటి? అనే విషయం ఆసక్తికరంగా ఉంటుంది' అని దర్శకుడు కార్తీక్ చెప్పారు. విజన్ ఉన్న దర్శకుడు కార్తీక్ అని, వెండితెరపై కన్నుల పండువగా సినిమా ఉండబోతున్నదని, భారతీయ భాషల్లోనే కాక, చైనాలో కూడా సినిమా విడుదల చేస్తామని నిర్మాత టీజీ విశ్వప్రసాద్ చెప్పారు. ఇంకా యూనిట్‌సభ్యులతో పాటు దర్శకులు నందినీరెడ్డి, శ్రీరామ్ ఆదిత్య, మల్లిక్‌రామ్, కృష్ణచైతన్య, నిర్మాతలు సాహు గారపాటి, అభిషేక్ అగర్వాల్, బెక్కం వేణుగోపాల్, ఎస్‌కేఎన్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## తమన్నా అరణ్మనై 4 విడుదల తేదీ మారింది.. కొత్త డేట్ ఇదే



పాపులర్ కోలీవుడ్ యాక్టర్ కమ్ డైరెక్టర్ సుందర్ సి స్వీయదర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమా అరణ్మనై 4 ). హార్రర్ కామెడీ జోనర్‌లో వస్తోన్న ఈ చిత్రం తెలుగులో బాక్ టైటిల్‌తో విడుదల కానుంది. కాగా మేకర్స్ ఏప్రిల్ 26న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్టు ఇప్పటికే ప్రకటించారని తెలిసిందే. అయితే విడుదల వాయిదా పడింది. ఈ మూవీ మే 3న థియేటర్లలో సందడి చేయనుంది. ఈ విషయాన్ని తెలియజేస్తూ మేకర్స్ కొత్త లుక్ షేర్ చేశారు. నయా లుక్‌లో చిరునవ్వుతో తమన్నా, షాకింగ్ లుక్‌లో రాశీఖన్నా, సుందర్ కనిపిస్తున్నారు.



## తెలంగాణ బ్యాక్‌డ్రాప్‌లో 'పొట్టేల్'.. ఉత్కంఠ రేపుతున్న టీజర్

వకీల్‌సాబ్ ఫేం, టాలీవుడ్ హీరోయిన్ అనన్య నాగళ్ల తాజాగా తంత్ర సినిమాతో ప్రేక్షకులను అలరించిన విషయం తెలిసిందే. ఈ సినిమా అనంతరం మరో క్రేజీ ప్రాజెక్ట్‌తో ముందుకురాబోతుంది. ఆమె ప్రధాన పాత్ర పోషిస్తున్న తాజా చిత్రం 'పొట్టేల్' . యువ చంద్ర కృష్ణ హీరోగా నటిస్తున్నాడు. ఈ సినిమాకు 'బంధం రేగడ్', 'సవారీ' సినిమాలతో గుర్తింపు తెచ్చుకున్న సాహిత్ మోతుకురి దర్శకత్వం వహిస్తున్నాడు. తెలంగాణ బ్యాక్‌డ్రాప్‌లో ఈ సినిమా వస్తుండగా ఇప్పటికే సినిమా నుంచి విడుదల చేసిన గ్లింప్స్, పాటలు తెగ ఆకట్టుకున్నాయి. ఇప్పుడు తాజాగా ఈ చిత్ర టీజర్‌ని బ్లాక్‌బస్టర్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా చేతుల మీదుగా మేకర్స్ విడుదల చేశారు. ఈ టీజర్ గమనిస్తే.. తెలంగాణ బ్యాక్‌డ్రాప్‌లో ఒక పల్లెటూరులో జరిగే కథలాగా అనిపిస్తుంది. పేద కుటుంబాన్ని అణచివేయాలని కంకణం కట్టుకున్న ఒక ధనిక వ్యక్తికి వ్యతిరేకంగా హీరో ఎలా పోరాడాడు. అసలు పొట్టేల్‌కు హీరోకి ఏంటి. పొట్టేల్ ఎందుకు కనిపించకుండా పోయింది. తెలియాలంటే సినిమా చూడాల్సిందే. ఇక ఈ సినిమాను ఎన్ఐఎస్ఏ ఎంటర్‌టైనర్‌మెంట్ బ్యానర్‌పై నిశాంక్ రెడ్డి కుడితి, ప్రగ్యా సన్నిది క్రియేషన్స్ బ్యానర్‌పై సురేష్ కుమార్ సడిగే సంయుక్తంగా నిర్మిస్తున్నారు. యువ చంద్ర కృష్ణ, అనన్య నాగళ్ల, అజయ్, ప్రియాంక శర్మ, తనస్వి చౌదరీ, నీల్ సీన్, చత్రపతి శేఖర్, శ్రీకాంత్ అయ్యంగార్, జీవన్, రియాజ్, విక్రమ్ తదితరులు ఈ సినిమాలో ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు.

## వైజాగ్‌కు విజయ్ దేవరకొండ టీం.. క్రేజీ అప్‌డేట్

ఇటీవలే పరశురాం డైరెక్షన్‌లో ఫ్యామిలీ స్టార్ సినిమాతో ప్రేక్షకులను పలుకరించాడు విజయ్ దేవరకొండ. ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో విజయాన్ని అందుకోలేకపోయింది. ఇదిలాఉంటే విజయ్ దేవరకొండ వెంటనే తన కొత్త ప్రాజెక్ట్ పైనే ఫోకస్ పెట్టాడు. స్పై థ్రిల్లర్‌గా వస్తోన్న ఈ చిత్రాన్ని జెర్సీ ఫేంగౌతమ్ తిన్ననూరి డైరెక్ట్ చేస్తున్నాడు. ఇటీవలే హైదరాబాద్‌లో షూటింగ్ షురూ చేశారు మేకర్స్. విజయ్ దేవరకొండపై వచ్చే కీలక సన్నివేశాలను ఈ షెడ్యూల్‌లో చిత్రీకరించారు. షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమా గురించి తాజాగా మరో ఇంట్రెస్టింగ్ అప్‌డేట్ నెట్టింట వైరల్ అవుతోంది. లేటెస్ట్ టాక్ ప్రకారం విజయ్ దేవరకొండ అండ్ టీం వైజాగ్‌కు పయనం కానుందట. ఏప్రిల్ 28 నుంచి నెక్ట్స్ షెడ్యూల్ షురూ కానుండగా.. దీనిపై అతి త్వరలోనే అధికారిక ప్రకటన వెలువరించనున్నట్టు సమాచారం. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్-శ్రీకర స్టూడియోస్ బ్యానర్ సంయుక్త నిర్మాణంలో వస్తున్న ఈ చిత్రంలో భాగ్యశ్రీ బోర్సే, మమతాబైజు పేర్లను హీరోయిన్లుగా పరిశీలిస్తున్నారని ఇన్‌సైడ్. భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి పాపులర్ మలయాళం సినిమాటోగ్రాఫర్ గిరీష్ గంగాధరన్ పనిచేయబోతున్నారు. కమల్ హాసన్ నటించిన విక్రమ్ సినిమాతోపాటు అంగమలై డైరీస్, జల్లికట్టు లాంటి అవార్డు విన్నింగ్ సినిమాలకు పనిచేశారు గిరీష్ గంగాధరన్ .



## ఓటీటీలోకి రాబోతున్న మలయాళం బ్లాక్ బస్టర్ 'మంజుమ్మెల్ బాయ్స్'..

ఈ ఏడాది సక్సెస్‌ఫుల్ సినీ ఇండస్ట్రీ ఏది అంటే వెంటనే గుర్తొచ్చేది మలయాళ ఇండస్ట్రీ. గత రెండు నెలల నుంచి మలయాళ సినీ పరిశ్రమ హ్యాట్రిక్ బ్లాక్?బాస్టర్లతో కళకళలాడుతోంది. 'ప్రేమలు', 'భ్రమయుగం' వంటి సినిమాలతో బ్యాక్ టూ బ్యాక్ హిట్లు కొట్టిన మాలీవుడ్ రీసెంట్‌గా 'మంజుమ్మెల్ బాయ్స్' తో ఆల్ టైం ఇండస్ట్రీ హిట్‌ను అందుకుంది. సర్వైవర్ థ్రిల్లర్‌గా వచ్చిన ఈ మూవీ ఫిబ్రవరి 22న విడుదలై ఒక్క మలయాళంలోనే రూ.200 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. ఇక ఇదే సినిమాను తెలుగులో ఏప్రిల్ 05న విడుదల చేయగా ఇక్కడ కూడా మంచి కలెక్షన్లు రాబట్టింది. అయితే తాజాగా ఈ చిత్రం ఓటీటీ లాక్ చేసుకుంది. ప్రముఖ ఓటీటీ వేదిక డిస్నీ ప్లస్ హాట్ స్టార్‌లో ఈ చిత్రం మే 03 నుంచి మలయాళం, తెలుగు, తమిళం హిందీ, కన్నడ భాషల్లో స్ట్రీమింగ్ అవ్వనున్నట్లు చిత్రయూనిట్ ప్రకటించింది. చిదంబర్ పీ పొదువల్(%జస్త్రఋఝుఎఝుతీఝుఎ ా్రాశీసబఝుశ్రీ%) దర్శకత్వం వహించిన ఈ సినిమాలో శోభున్ షాహిర్ తో పాటు, శ్రీనాథ్ బాసి, బాలు వర్గేస్, గణపతి ఎస్, జూనియర్ లాల్, దీపక్, అరుణ్ ఇంకా అభిరాం ప్రధాన పాత్రల్లో నటించారు.

